నవతెలంగాణ
నల్లగొండ
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

వెంకన్న మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



కల్లుగీత కార్మిక సంఘం నేత యర్కలి వెంకన్న మృతి చెందడం బాధాకరమని కల్లుగీత కార్మిక సంఘం నోముల గ్రామశాఖ అధ్యక్షుడు గుండగోని జంగయ్య అన్నారు. బుధవారం నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొప్పు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరములు, యార్కలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నీలిగర్జనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



అక్టోబర్ 5న నకిరేకల్ పట్టణంలోని లక్ష్మీనారాయణరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నీలి గర్జనను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని కోరారు. బుధవారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో నీలి గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీలి కండువా రాకతోనే రాష్ట్రంలో 30 లక్షల మందికి ఉపాధి దొరికిందన్నారు. ప్రజలను ద్వేషించకుండ పాలన చేస్తున్నారని, నీలి కండువా రాకతోనే అన్ని కులాల, మతాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం బహుజనులకు అభివృద్ధి ఫలాలు దక్కేలా పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, మల్లేష్, వినయ్ యోగి, సంతోష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 17వ రోజుకు చేరుకుంది. సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ నాయకులు సత్యనారాయణరావు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కరిమునిసా బేగం సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళా సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీలచే ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. కనీస వేతనం అందక అంగన్వాడీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీలు ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. దీనికి మహిళా సంఘం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలేబోయిన వరలక్ష్మి, పోలడుగు ప్రభావతి, సీనియర్ నాయకురాలు గాదే పద్మ, నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి గోవర్ధన, సైదమ్మ, అరుణ, పూలమ్మ, అంగన్వాడీలు పార్వతి, రాధాబాయి, మల్లేశ్వరి, నిర్మల, ప్రమీల, అరుణ, స్వరాజ్యం, రాణి వజ్రమ్మ, సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : స్వామి వినాయక కేసీఆర్‌కు మంచి బుద్ధి ప్రసాదించి మా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే. విజయలక్ష్మి కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 17వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం అంగన్వాడి ఉద్యోగులంతా తమ నివాస ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకుడికి పూజ చేసి కేసీఆర్‌కు జ్ఞానోదయం కలిగించి అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధంగా చూడమని వేడుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డులలో వేరువేరుగా జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివొజు సైదాచారి, ప్రాజెక్టు నాయకులు పాదూరి లక్ష్మీ ప్రమీల, రేణుక, పెండెం యాదమ్మ , ప్రకృతాంబ, కళ్యాణి, సముద్రమ్మ, జ్యోతి , మనిరూప, సరిత , సునీత, విజయ, సుమతి,రత్న మాల, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె బుధవారం 17వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఎండీఓ ఆఫీసు నుండి నల్లగొండ రోడ్డు వరకు భిక్షాటన చేశారు. అదేవిధంగా వినాయకునికి కూడా వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సహాయ జిల్లా కార్యదర్శి చింతపల్లి బయన్న పాల్గొని సంపూర్ణ మద్దతు ఇచ్చారు. సిబ్బంది లక్ష్మి, సైదమ్మ ,విజయ, ఉన్నారు.

దేవరకొండ : అంగన్వాడీల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం 17వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా దేవరకొండలో మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక,నాగమణి,లావణ్య,గోపిక,జ్యోతి, పద్మ,సుజాత,కవిత, కళావతి, విజయలక్ష్మి లక్ష్మి, యాదమ్మ సరిత, విజయ, సునంద, సుశీల, కమిలి, రెడ్డిబాయి, తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అంగన్వాడీలు సమ్మె 17 రోజులు పూర్తవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈరోజు ఐసిడిఎస్ ఆఫీసు ముందు అంగన్వాడీలు వంట వార్పు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి, మన్నెమ్మ సుగుణమ్మ,ఎల్లమ్మ పర్వీన్, శాంత, నీల, పుష్పమ్మ, కాశమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 17వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు నకిరేకల్ పట్టణంలో భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పాడిచేటి నాగమణి, సుభాషిని. లలిత మ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క గిరి మహారాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు నిర్వహించిన సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటయ్య,సాయికుమార్, డీఎస్పీ నాయకులు నక్క గిరి, నక్క లక్ష్మణ్, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శోభ, రజిత, శోభారాణి, ఆయా గ్రామాల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే బీఆర్ఎస్‌కు గడ్డు కాలమే

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ పదేళ్లుగా అనేక హామీలు ఇచ్చారని, ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి లేదని, అసంఘటిత రంగ కార్మిక వర్గం, ప్రజలు పెద్ద ఎత్తున హాసహనంతో ఉన్నారని ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయకుంట ఎన్నికల్లోకి వెళితే ఈసారి బీఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేశారని ప్రభుత్వం హామీతో సమ్మె విరమించినప్పటికీ పూర్తిగా వారి డిమాండ్స్ పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు గత 18 రోజులకు నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి పట్ల సవతి ప్రేమ చూపిస్తుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఆశ వర్కర్లు కూడా సమ్మెలో ఉన్నారని, ఈ రకంగా అన్ని రంగాల అసంఘటిత రంగ కార్మికులు తమ డిమాండ్ల కోసం ప్రభుత్వంపై పోరాడుతున్నారని, వారిని పట్టించుకోకుండా నిర్బంధాలు, దాడులు దౌర్జన్యాలకు బెదిరింపులకు దిగుతున్నారని చెప్పారున. అసంఘటితరంగ కార్మికులతో ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటుందని, తమ సమస్యలు పరిష్కరించమంటే ఉద్యోగం నుండి పీకేస్తామని బెదిరిస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వారిని పదవుల నుండి ఊడబీకే రోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల రుణమాఫీలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అనేక మందికి రుణమాఫీ వర్తింప చేయలేదని లక్ష వరకు రుణమాఫీ అని చెప్పి ఒక రూపాయి తేడాతో అనేకమంది రైతులను రుణమాఫీకి దూరం చేశారని ఇది సరైనది కాదన్నారు. లక్ష వరకు పూర్తిగా రుణమాఫీ చేయాల్సిందేనన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుపేదలకు మాత్రమే గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని పూర్తయిన చోట్ల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధులు, ఎన్నికలకు ముందే పూర్తిగా అమలు చేయాలని, ఎన్నికల ప్రచార పథకాలుగా కాకుండా నిజమైన అర్హులకు అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని చివరి క్యాబినెట్ సమావేశం ఈ నెలలో జరుగుతుందని ఈలోపే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికారి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, వీరెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు సలీం, కొండేటి శ్రీను, ఊట్కూర్ నారాయణరెడ్డి, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

'కొత్త జీఓ విడుదల చేయాలి'

నవతెలంగాణ-కేతెపల్లి



కనీస వేతనాలు సవరించి ప్రభుత్వం కొత్త జీవోను విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచుతూ జీవో విడుదల చేయాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి అత్యధిక మంది వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెరగటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న 2012 లో విడుదల చేసిన జీవో 79 అమలవుతుందని చెప్పారు. నేటికీ వేతనాలు సవరించి కొత్త జీవోను విడుదల చేయలేదని తెలిపారు. దీని మూలంగా వ్యవసాయ కార్మికుల పై ధరల భారం రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం కింద రూ.18000 వేల రూపాయల కన్నా తక్కువ ఇవ్వకూడదని తీర్పు వెల్లడించిందని పేర్కొన్నారు. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ.600 కు తక్కువ కాకుండా ఇవ్వాలన్నారు. పెంచిన వ్యవసాయ కార్మికుల వేతనాలను అమలు జరిగేలా చూడాలని అన్నారు , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపుకై తక్షణమే జీవో విడుదల చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య అవ్వారి కిరణ్ కుమార్ బంద బాలరాజు చౌడయ్యఅంజయ్య మొదలగువారు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నకిరేకల్ మండలం నోముల నుండి కేతపల్లి మండలం గుడివాడ వరకు రూ.64 లక్షలతో బీటీ రోడ్డు మరమ్మతు పనులకు, అదేవిధంగా మండలంలోని చందుపట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నకిరేకల్ కేతపల్లి మండలాల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకటరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 342 ప్రకారంగా దళిత కుటుంబాలకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం దళితుల సమస్యలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళిత పేదలకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని జీఓ ఉన్నా అది సక్రమంగా అమలు చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు గృహ అవసరాలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 29న చిట్యాల మండల కేంద్రంలో గల విద్యుత్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన దళిత, కుటుంబాల పేదలు కులం, ఆధార్ కార్డు, విద్యుత్ కనెక్షన్ బిల్లు జీరాక్స్‌లతో ధర్నాకు హాజరై ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు మామిడి రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శంభయ్య, బోడ శ్రీను, మహంకాల శేఖర్, గడ్డం ఎల్లయ్య, మేడి సర్వమ్మ, సైదమ్మ మహంకాల అండాలు, మేడి లింగమ్మ, ముత్తమ్మ కొండాపురం చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ బంద్ విజయవంతం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యంగా బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆరు గంటల నుండి సాధన సమితి నాయకులు ప్రధాన వీధుల గుండా తిరుగుతూ దుకాణాలను, వాణిజ్యసమదాయాలను బంద్ చేయించారు. అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని, పాలక పక్షాలు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. బందుకు పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు విద్యార్థి, ఉద్యోగ సంఘాలు మద్దతు పలికాయి. యోగ, టీఎస్పీ ఫౌండేషన్, టీడీపీ, డివైఎఫ్ఐ, కేవీపీఎస్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. మిర్యాలగూడలోని బస్టాండ్, హనుమాన్ పేట, ఈదుల గూడ, నల్గొండ రోడ్డు వరకు ద్విచక్ర వాహన, ఆటో ర్యాలీ నిర్వహించారు. జిల్లా సాధన సమితి, అడ్వకేట్ జేఏసి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, ఆర్డీఓ చెన్నయ్యలకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ జాడి రాజు ,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్‌భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్న భీమోజు నాగర్జున చారి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శం

నవతెలంగాణ-చిట్యాల



నేటి మహిళలు యువత చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి వలన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉగ్ర రూపం దాల్చిందని, దాంతో దొరలు, భూస్వాముల గడీలను ప్రజలు కూలగొట్టారని అన్నారు .తమ పంటను తీసుకెళ్లే దొర మనసులను ఎదిరించి తన పంటను కాపాడుకున్న ధైర్యవంతురాలు ఐలమ్మ అని కొనియాడారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కోనేటి రాములు, నాయకులు రూపని ఇద్దయ్య, మామిడి గణేష్, రుద్రారపు బిక్షం, వీరమళ్ళ చంద్రయ్య, వెంకన్న, శంకరయ్య,మావిళ్ళ వెంకటయ్య మెట్టు అచ్చాలు, గణేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం పెద్ద తండా లో రూ.83లక్షల అభివృద్ధి పనులకు, శేరిపల్లి గ్రామంలో రూ.36లక్షల అభివృద్ధి పనులకు, శేరిపల్లి గ్రామంలో 2.80కోట్లతో చేపడుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీపీ యాన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రమావత్ పద్మతులచ్యనాయక్, సత్తయ్య, ఎంపీటీసీ రమావత్ నర్సింహా, ఉప సర్పంచులు మోహన్, చిన్న శ్రీను, పల్లెం శ్రీను, మాడెం మల్లేష్, మాడెం ఇద్దయ్య, యాదవచారి, యాదగిరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం దెన్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి తులచ్య నాయక్‌తోపాటు 60 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్, బీసీ సేల్ అధ్యక్షుడు అండేకార్ అశోక్, కుంభం శ్రీశేలంగౌడ్, రమావత్ మాగత్య నాయక్, కొర్ర డిప్ల నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు విద్యార్థుల మద్దతు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు గత 145 రోజుల నుండి చేస్తున్న రెగ్యులరైజేషన్ సాధన సమ్మెలో భాగంగా బుధవారం యూనివర్సిటీలోని వివిధ కళాశాలలోని వివిధ విభాగాల విద్యార్థులందరూ స్వచ్ఛందంగా అధ్యాపకుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు. కాంట్రాక్టు అధ్యాపకులు అందరికీ అన్ని అర్హతలు ఉన్నాయని తాము అకాడమిక్ గా నష్టపోకుండా తరగతులు నిర్వహిస్తూ వారి డిమాండ్లను నేరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ సత్తిరెడ్డి, డాక్టర్.ఆదిరెడ్డి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్. స్వప్న, డాక్టర్ జ్యోతి, డాక్టర్ బిక్షం, డాక్టర్ రమేష్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ జ్యోతి రాణి, డాక్టర్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 30 లోపు అన్ని రేషన్ షాపులలో ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రేషన్ డీలర్లను ఆదేశించారు. బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని ఒకటవ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కేవైసీ ప్రక్రియను పటిష్టంగా చేపట్టిందని, ప్రతి రేషన్ దుకాణదారుడు ఈనెల 30 వరకు రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి వీలైనంత త్వరగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరరావు, ఆర్ఐ లింగస్వామి లు ఉన్నారు.

మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అన్ని అర్హతలు ఉన్నా మిర్యాలగూడను వెంటనే జిల్లాగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో అన్ని రకాల వనరులు ఉన్నాయని జిల్లాకు పూర్తి అర్హత కలిగి ఉందని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివన్నారు. జిల్లా సాధన కోసం గతంలో అనేక ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు జిల్లా కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆకాంక్షను గుర్తుంచుకోని ప్రభుత్వం వెంటనే జిల్లాను ప్రకటించాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆయన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, భవాండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శప్రాయుడని జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్తులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ, ఈఈ లు తిరుపతయ్య, ముజ్జి బుద్దిన్, నాగయ్య, సత్యనారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు రాంబాబు, కే. నరేందర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ108 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, బీసీ అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, మత్స్యశాఖ అధికారి వెంకయ్య, మెప్మా పీడీ కరుణాకర్, ఉజ్జని యాదగిరిరావు, చక్ర హరి రామ రాజు, సిరిపోలు వేంకటపతి, గంజి మురళీధర్, దుడుకు లక్ష్మి నారాయణ, రాపోలు దత్త గణేష్, జెల్ల బిక్షం, శంకర్‌ముదిరాజ్, కంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తీరును ఖండించిన విశ్వబ్రాహ్మణలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ఉద్యమనాయకుడు విశ్వకర్మ దాసోజు శ్రవణ్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కేటాయించిన తెలంగాణ క్యాబినెట్ నిర్ణయాన్ని తెలంగాణ గవర్నర్ ఎమ్మెల్సీ పదవి దస్త్రం తిరిగి పంపడం పట్ల తెలంగాణ విశ్వబ్రాహ్మణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని విశ్వబ్రాహ్మణుల సంఘం జిల్లా నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రూపకర్త ప్రొఫెసర్ జయశంకర్ వారసులు మలిదశ ఉద్యమ బలిదాన ఆత్మహర్పణ చేసిన శ్రీకాంత్ ఆచారితో పాటు 42 మంది విశ్వబ్రాహ్మణుల ఆత్మబలిదానం చేశారన్నారు. మేధావి ఉద్యమంలో మొదటి నుంచి పనిచేసిన డాక్టరేట్ పొందినటువంటి దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ నామినేషన్ తిరస్కరణ పట్ల గవర్నర్ పునరాలోచన చేయాలని కోరారు. గవర్నర్ తీరు పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గడగోజు చంద్రశేఖర్, ఇనుగుర్తి గోవర్ధన్ ఆచారి, సైదాచారి, సిరసనగండ్ల ఈశ్వర చారి, పగిడిమర్రి నాగేందర్, అనుమల దుర్గాప్రసాద్, విశ్వనాధుల వైకుంఠ చారి పాల్గొన్నారు.

ఓటర్ లిస్టుపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-చండూరు

స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు అధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి ఓటర్ లిస్టులపై చర్చ నిర్వహించారు. మీటింగ్‌లో రిటర్నింగ్ అధికారి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో రానున్న అసెంబ్లీ ఎన్నికల గురించి పలు అంశాలు సలహాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, చండూరు తహశీల్దార్ ఏ.రవీందర్‌రెడ్డి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆర్.ప్రవీణ్ కుమార్, మండల గిర్దవారు ఎస్.శేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్


మిర్యాలగూడ రూరల్

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ హెల్త్ సెంటర్ ఆశ వర్కర్లు సమ్మె చేయగా ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం19 వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంగతాయారు, గోపిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా 3వ రోజు ర్యాలీగా వెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు రామావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, మమత, సునీత, సైదమ్మ , యాదమ్మ, శోభ, అండాలు, అరుణ నీలిమ సరిత రజిత చేన్నమ్మ ధనలక్ష్మి, పద్మ, భాగ్యమ్మ, అంజమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలంటూ ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కూర్చొని అనంతరం సప్పట్లు వేస్తూ ఆశా వర్కర్లు ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, సుజాత, పద్మ, సైదాబీ, విజయమ్మ, తబిత, కళమ్మ, మంజుల, వెంకటమ్మ, ధనమ్మ యాదమ్మ కౌసల్య అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునగాల



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చే శారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి రవీందర్ కు ఆశ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నెల కు18 వేలు నికర వేతనం అమలు చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఎస్ వాణి,వై లక్ష్మీ, కె.మార్తమ్మ, బి. నాగలక్ష్మి, ఎం.లక్ష్మి, గోవిందమ్మ, డి.లక్ష్మి, జి ప్రమీల, ఏసైదమ్మ, పాల్గొన్నారు.

వడగళ్లతో నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వామపక్షాల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. వినతిని అందజేసిన వారిలో న్యూడెమోక్రసి సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఎంసిపిఐయు నియోజకవర్గం ఇంచార్జి ఈదుల వీరాపాపయ్య , పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలేబొయిన కిరణ్‌లు సిపిఎం నాయకులు శిగ వెంకన్న, వజ్జే సైదులు, న్యూడెమోక్రసీ నాయకులు వడకల బయన్న తదితరులు ఉన్నారు.

స్నేహ 'హస్తం' ఎవరికో...?

- దామన్న, పటేల్‌ల మధ్య బిగ్ ఫైట్
- కాంగ్రెస్ శ్రేణుల్లో టెన్షన్
- ఫైనల్ చేయనున్న రాహుల్ గాంధీ
- టికెట్ ఎవరికి వరించునో



నవ తెలంగాణ-సూర్యాపేట

రెండు మూడు నెలల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో బిగ్ ఫైట్ నడుస్తుంది. దామోదర్ రెడ్డి మాత్రం తన సీనియార్టీ, సిన్సియారిటీ తోనే టికెట్ వస్తుందనే భరోసా లో ఉన్నారు. ఇక రేవంత్ రెడ్డి కోటాలో టికెట్ ఆశిస్తున్న రమేష్ రెడ్డి కూడా వెనక్కి తగ్గడం లేదు.ఈ మేరకు ఢిల్లీలో గత కొన్ని రోజులుగా అభ్యర్థుల వడపోత జరిగిన విషయం తెల్సిందే.పలు రకాల సర్వేల తర్వాత అభ్యర్థుల బలా బలాలపై కమిటీ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయించే అవకాశం కనిపిస్తుంది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు రాక్రె, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆ పార్టీ ఎంపీలు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్, ఇతర కమిటీ సభ్యులు ఆశావాహుల జాబితా ఫైనల్ పై తర్జనభర్జనలు పడినట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా సూర్యాపేట టిక్కెట్ ఫైనల్ విషయంలో కమిటీ సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు, వాదోపవాదాలు జరిగినట్లు సమాచారం. వడపోత సమయంలో సూర్యాపేట టిక్కెట్ విషయంలో కమిటీ సభ్యులలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క లు మాత్రం దామోదర్ రెడ్డి కి టిక్కెట్ కేటాయించాలని పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రేవంత్ రెడ్డి రమేష్ రెడ్డి కి ఇవ్వాలని మొదటి నుంచి పట్టు బడుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం రమేశ్ రెడ్డి కి టిక్కెట్ ఇవ్వాలంటూ లెటర్ ఇచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కమిటీ లో ఇరువురి తరుపున బలమైన వాదనలు రావడంతో కమిటీ టిక్కెట్ ఫైనల్ ను రాహుల్ గాంధీ చేతిలో పెట్టినట్లు సమాచారం. ఇరువురి మధ్య పోరు ఫిఫ్టీ-ఫిఫ్టీ గా నడుస్తుండడంతో సూర్యాపేట నియోజకవర్గంలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం ఫైల్ రాహుల్ వద్దకు చేరినట్లు తెలుస్తోంది. కాగా రాహుల్ గాంధీ ఈనెల 29,30 వ తేదీల్లో వడపోత జాబితా ను పరిశీలించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సూర్యాపేట టిక్కెట్ విషయంలో ఆయన నిర్ణయమే ఫైనల్ కానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో పటేల్ రమేష్ రెడ్డి వర్గ్యులు హైదరాబాద్ కు చేరుకొని టిక్కెట్ రమేష్ రెడ్డి కె కేటాయించాలంటూ హైదరాబాద్ లో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు రాక్రె, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆ పార్టీ ఎంపీలు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కలిసి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇదిలావుండగా దామోదర్ రెడ్డి వర్గ్యులు మాత్రం టిక్కెట్ దామోదర్ రెడ్డి కె దక్కుతుందని చెబుతున్నారు.కాగా టికెట్ పోరు మహా భయంకరంగా మారిన క్రమంలో బీసీ కోటాలో తండు శ్రీనివాస్ యాదవ్, ముషం రవి, ఎలగందుల రాము లు ప్రయత్నిస్తున్నారు.జాబితా ప్రకటన కోసం ఆశావహులతో పాటు కార్యకర్తలలో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది.దాదాపుగా ఫైనల్ అయిన జాబితా లో అభ్యంతరాలు లేని స్థానాల అభ్యర్థుల ప్రకటన అక్టోబర్ మొదటి వారంలో ఉంటుందని అందరు భావిస్తున్నారు. ఈ క్రమంలో విడుదలయ్యే మొదటి విడత జాబితాలో సూర్యాపేట పేరు ఉంటుందా..? ఉండదా...? అనే సందిగ్ధత నెలకొంది.

రేపు మంత్రి హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రేపు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటించనున్నారని ఈ పర్యటనకు వెంపటి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ కోరారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ సూచనలతో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్ యాదవ్ అధ్యక్షతన గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర ఆర్థిక, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరవుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, బీఆర్ఎస్ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు రచ్చ నవీన్, గ్రామ ప్రధాన కార్యదర్శి జెక్కి సతీష్, వెంకట్ రెడ్డి, తప్పెట్ల ఎల్లయ్య,కొండ వెంకన్న,జాజుగల్లా అంబేద్కర్,అనిల్, సత్తయ్య,మురళి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టపగలే మూడు లక్షలు దొంగతనం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో పట్టపగలే మూడు లక్షలు దొంగతనం జరిగిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చర్చి కాంపౌండ్ లో నివసిస్తున్న అడ్వకేట్ రవి కిషోర్‌కు డబ్బు అవసరం ఉండటంతో ఇంటి పక్కన్న ఉండే వ్యక్తిని వడ్డీకి డబ్బు అడగడంతో సదరు వ్యక్తి బ్యాంకులో డబ్బులు ఉన్నాయని డ్రా చేసి ఇస్తానని చెప్పడంతో ఇరువురు బైక్ పై స్థానిక పోస్టాఫీస్ వద్ద ఉన్న యస్.బి.ఐ బ్యాంకు కు వెళ్లారు. డబ్బులు డ్రా చేసుకొని బయటకు వచ్చిన వారు బైక్ లోని డిక్కీలో పెట్టి ఇంటికి బయలుదేరారు. చర్చి కాంపౌండ్‌లో డబ్బు వడ్డీకి ఇచ్చిన వ్యక్తికి ప్రామిసరీ నోటురాసి ఇచ్చిన రవికిశోర్ బయట బైక్ వద్దకు వచ్చాడు. అక్కడ డిక్కీ పగిలి ఉండడాన్ని చూసిన రవి కిషోర్ ఖంగారు పడ్డాడు. అందులో ఉన్న మూడు లక్షలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి పరారయ్యారని గమనించిన రవి కిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా పోలీసులు బ్యాంకు వద్ద, చర్చి కాంపౌండ్‌లో ఉన్న సిసి కెమెరా ఫుటేజీ లను పరిశీలించారు. అందులో నలుగురు వ్యక్తులు మొఖానికి మాస్కులు ధరించి రెండు బైకుల పై వీరిని ఫాలో అవుతూ ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు మాత్రం దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొంటున్నారు.

'దళిత అధికారిని అవమానించిన పీడీని సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



చివ్వెంల మండల ఉపాధి హామీ ఏపీఓగా పనిచేస్తున్న దళిత అధికారి ఇరుగు నాగయ్యను మండల ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సందర్భంగా బహిరంగంగా అవమానపరిచిన డిఆర్డిఏ పిడి సుందరి కిరణ్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలంటూ బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 19, 20 తేదీల్లో చివ్వేంల మండల కేంద్రంలో జరిగిన ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సందర్భంగా వేదికపై కూర్చున్న దళిత అధికారి ఇరుగు నాగయ్య ను బహిరంగంగా వేదిక మీది నుండి దిగిపో..నీకు వేదిక మీద కూర్చునే అర్హత లేదంటూ ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు కూర్చో అంటూ పలుమార్లు దురుసుగా మాట్లాడి హెచ్చరిక చేస్తూ ఎంపీడీఓ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధుల ముందు అవమాన పరచడం దుర్మార్గమన్నారు. పబ్లిక్ గా దళిత ఉద్యోగిని అవమానించిన పిడి కిరణ్ కుమార్ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బాధిత ఏపీవో ఇరుగు నాగయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు తుంగతుర్తిలో మెగా హెల్త్ మేళా

నవతెలంగాణ తుంగతుర్తి

ఈనెల 29న తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే మెగా హెల్త్ మేళా కార్యక్రమాన్ని తుంగతుర్తి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 29న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల మరియు జనరల్ హాస్పటల్ నుండి జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, చెవి ముక్కు గొంతు, చర్మ రోగాలు, కంటి రోగాలు, మానసిక రోగాలు పిల్లల వ్యాధులు, స్త్రీల వ్యాధి నిపుణులు, దంత వైద్యులు, ఆయుష్ వైద్యులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. కావున పరిసరప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో పని చేసే ఆశ వర్కర్లు ఈ కార్యక్రమం పై గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు తిరుమలగిరి క్రాస్ రోడ్లోని స్థానిక తెలంగాణ చౌరస్తా లో బుధవారం మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా లక్ష్మణ్ బాపూజీ సమాజానికి, జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మండల చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం, బిసి



సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయ చందర్, దుస్సా రామ్మూర్తి, రిటైర్డ్ ప్రధానోపాధ్యులు మద్దూరి రాములు, పోరెళ్ళ లక్ష్మయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి ప్రవీణ్, సీనియర్ సంఘ నాయకులు వైట్ల మురళి, ఎల్లే మల్లయ్య, వంగరి సోమకృష్ణ, మద్దూరి వెంకటయ్య, వంగరి కోటయ్య, మద్దూరి కృష్ణ మూర్తి, మద్దూరి శంకరయ్య, వీరబతిని మల్లయ్య, ఎనగందుల రవి, వంగరి కిషన్, మద్దూరి శేకర్, వంగరి ఉపేందర్, మద్దూరి వెంకన్న, కోట రాములు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నాటి, నేటి తరానికి ఎంతో ఆదర్శమని హుజూర్ నగర్ నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు, గ్రంథాలయం అధ్యక్షుడు గుర్రం మార్కండేయ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి యరమాద గిరి అధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ముషం నరసింహ,చెరుకుపల్లి నరసింహ, రాష్ట్ర మహిళా నాయకురాలు నక్క రమాదేవి, ఉపాధ్యక్షులు నక్క గిరి, ప్రచార కార్యదర్శి రావిరాల యుగంధర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ లావణ్య సూపర్వైజర్ నర్సిరెడ్డి ఏపీవో శైలజ సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ అరుణ భాస్కర్ సాయి లక్ష్మి దుగ్గి వర్మ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట


సూర్యాపేట


చివ్వెంల

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక సాక్షి శ్రీ జూనియర్ కళాశాలలో జరిగిన భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణంగా ఇచ్చిన భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని ధైర్యవంతుడిని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ ,సాక్షి శ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు తాళ్ల వినయ్, మనోహర్, వైభవ్, తేజ్, మౌనిక, మహేశ్వరి, రమ్య, స్వప్న, శిల్పా, సౌజన్య పాల్గొన్నారు.

చివ్వెంల: భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఎస్ఎఫ్ఐ నాయకులు మనోహర్, అనిత, పూజిత, భార్గవి, నికిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులను నిలదీసిన రైతులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులను బుధవారం ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు రైతులు పడుతున్న సంగతి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లానా పరిస్థితి మారలేదు అని అన్నారు... బోర్లు బావుల కింద ఉన్న పంట పొలాలు కూడా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ రెండు గంటలు ఇస్తున్నారు మరలా ఎప్పుడు ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. దీంతో రామలక్ష్మి గ్రామంలో విద్యుత్ అధికారులను రైతులు నిలదీశారు.... ట్రాన్స్ఫార్మర్ మార్చాలి అని అధికారులు రోజులు గడుపుతున్నారు... సమస్య పరిష్కరిస్తానని చెప్పిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు వారం రోజుల్లో పంట పొలాలకు నీళ్ల అందిస్తానన్నారు. ఆ నీరు వచ్చేసరికి పంట పొలాలు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పంట పొలాలు ఎండిపోకుండా కాపాడాలి అని కోరుకుంటున్నారు.





ప్రశాంత వాతావరణంలో గణేశ్ శోభాయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాడవాడలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి నేడు నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ ఎన్.వి.హెచ్ లైన్ లో నిలబెట్టిన గణేశుని శోభయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుండ గాని సుధాకర్, మోదిని నాగేశ్వరరావు, దుగ్యాల నాగేశ్వరరావు, డి ఈ రామకృష్ణ, టి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, సతీష్, సురేందర్, లక్ష్మణ్, రామారావు, రమేష్ రెడ్డి, అశోక్, శేఖర్, వీరబ్రహ్మం, మహేష్, వంశీ, నాని, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలు వద్దని మంత్రి మాట్లాడడం హాస్యాస్పదం

నవతెలంగాణ-నేరేడుచర్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలంగాణలో ధర్నాలు ర్యాలీలు నిర్వహించవద్దని కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి కొండేటి అరవింద్ రెడ్డి, కేశవరపు సైదయ్య చారి, ఎడ్ల సత్యనారాయణ రెడ్డి, కుసుమ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.7.20 కోట్ల విలువైన రోడ్ల నిర్మాణానికి అనుమతులు

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని బీటీరోడ్ల నిర్మాణానికి 7 కోట్ల 20 లక్షల రూపాయలు వరకు అనుమతులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే సైదిరెడ్డి తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని కల్మల చెరువు నుండి కందుల వారి గూడెం చివరి గూడెం వింజమూరు గూడెం వరకు 4.72 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం అదేవిధంగా లకారం నుండి మగ్దునగర్ వరకురెండు 2.50 కిలోమీటర్లు మరియు రోల్లవారి గూడెం నుండి సింగారం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించినట్లు తెలిపారు

'నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా సమ్మె నోటీసును ఎంఈఓకు అందజేసి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పదివేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎల్లావుల సూరమ్మ, పిల్లుట్ల లక్ష్మి,జక్కుల నాగమణి, సత్యావతి, తదితరులు ఉన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంతో పాటూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాండ్ మేళాలతో కోలాటాలతో చిరుతల భజనలతో ఆనందంగా ప్రదర్శనగా తీసుకెళ్లి సమీపంలో ఉన్న చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

- గణేష్ శోభాయాత్ర ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



గణేష్ నిమజ్జనోత్సవాన్ని జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేస్తూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం స్థానిక బొడ్రాయి బజారు వద్ద గల మొదటి విగ్రహానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై భక్తులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలని పేర్కొన్నారు. మినీ ట్యాంక్ బండ్ వరకు భజన మందిరం వినాయకుని వాహనాన్ని మంత్రి జగదీష్ రెడ్డి స్వయంగా నడిపారు. ప్రధానంగా తాళ్ల గడ్డ, మార్కెట్ రోడ్డు, రాజీవ్ నగర్, ఖమ్మం క్రాస్ రోడ్డు, కొత్త బస్టాండ్ ,కృష్ణ టాకీస్, పొట్టి శ్రీరాములు సెంటర్ ,విద్యానగర్, జమ్మిగడ్డ,కుడా కుడా, ఖమ్మం క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల నుండి భారీ విగ్రహాలు సద్దల చెరువు వద్దకు చేరుకున్నాయి. ఇక్కడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ క్రేన్ ల ద్వారా విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో విగ్రహాలను ఆయా ప్రాంతాలలో గల చెరువులు ,కాలువలు, కుంటలలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణంలో విద్యుత్ సౌకర్యాన్ని అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ పి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పట్టణంలో అడుగడుగున సీసీ కెమెరాల నిఘా తో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఆయన సిబ్బందితో కలిసి శోభాయాత్రలో తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి తన సిబ్బందితో సద్దల చెరువు వద్ద భక్తులకు జాగ్రత్తలు చెప్పడమే కాకుండా చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేసే విధానం పట్ల అవగాహన కలిపించారు. అదేవిధంగా పలు ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దారిపొడవునా పలువురు దాతలు సేవలను అందజేశారు. పెద్ద చెరువు సమీపంలో డీఎంహెచ్వో హర్ష ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వికలాంగుల కోసం ఉచిత మంచినీటి సౌకర్యం, మరోచోట ఉచిత అల్పాహారం తదితర ఏర్పాటు చేశారు. అదేవిధంగా సద్దల చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ తో కలిసి పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాన్ని సిబ్బందితో చేయించి అసౌకర్యాలను తొలగించారు. ప్రధానంగా ఉదయం నుండి అర్ధరాత్రి వరకు నిమజ్జనం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మున్సిపాలిటీ వారు చెరువు సమీపం తో పాటు కట్టపై రోడ్డు పోడుగుతున్నా ఇంకా నీటి మధ్యలో కూడా బారి ఫ్లడ్లైట్ల తో పాటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రత్యేక బోట్లను గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా నిర్దేశించిన మార్గాల ద్వారా వినాయక విగ్రహాలను తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. శోభ యాత్ర అర్ధరాత్రి వరకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనరసయ్య ఆర్థిక సహకారంతో ఆరు వేలు లడ్డులను మీలా వంశీ శోభాయాత్ర లో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆనంతుల కృపాకర్, రంగరాజు రుక్మా రావు,ఉప్పల ఆనంద్,జుట్టుకొండ సత్యనారాయణ,సయ్యద్ సలీమ్,పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్ పాల్గొన్నారు.

మహిళా బిల్లుకు గీతా ముఖర్జీ పేరు పెట్టాలి

నవతెలంగాణ-మునగాల

పార్లమెంటు లో అమలులో కి తెచ్చిన మహిళా బిల్లు కు గీతా ముఖర్జీ పేరు ను నామకరణం చేయాలని సీపీఐ రా ష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.గీతా ముఖరీ? చరిత్ర ను మోడి ప్రభుత్వం గుర్తించక పోవటం శో చనీయమన్నారు. ముఖరీ? పశ్చిమ బెం గాల్ నుంచి 7సార్లు ఎంపిగా గెలు పొం దారని గుర్తుచేశారు. ఆమె స్టీరింగ్ కమి టీ చైర్మన్ గా పనిచేశారని చెప్పారు. ఊ రు పేరు లేకుండా మహిళా బిల్లుకు నా రీ శక్తి గా నామకరణం చేయటం విడ్డూ రంగా వుందన్నారు. మీరు చేసింది బి ల్లుకాదు. మీకు చరిత్ర లేదు.మీకు చె ప్పు కోవటానికి కూడా హక్కు లేదని విమర్శించారు. గీతా ముఖరీ? జీవిత మంతా మహిళలు పేద వర్గాల వారి కోసం పనిచేశారని కొనియాడారు. మో డి ప్రభుత్వం మహిళా బిల్లు ను తెచ్చా మని చెప్పటం సిగ్గు చేటని విమర్శించా రు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బి సి.ఓబిసి సబ్ కోటాను అమలు చేయా లని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తె చ్చిన మహిళా బిల్లు ఒక నాటకమని దుయ్యబట్టారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

దళిత బంధు పథకాన్ని అర్హులైన వారందరికీ ఇవ్వాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరి అనిల్ కుమార్

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అర్హులైన వారందరికీ ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుదవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత బంధు ఎంపికపై కలెక్టర్లకు అధికారం ఇచ్చి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు .సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసుపాక దయాకర్, ఎర్రోల్ల లింగస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంకి మహేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్, డిహెచ్‌పీఎస్ నాయకులు ఇంజా హేమలత, కట్ల యాదగిరి, చేడేపల్లి రవీందర్,గడ్డం లక్ష్మయ్య, కొమ్మ బాల నరసింహ, దాసరి అంజయ్య తాలూకా యాదగిరి,మూల పోషయ్య ,దాసరి లక్ష్మయ్య,బోడ్డు ఎల్లమ్మ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి వలిగొండ మండలం ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన గూడూరు రమణకి రూ.28వేలు, భువనగిరి మండలం నమత్‌పల్లి గ్రామాని చెందిన నాగరాజుకి రూ.7500 సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సీనియర్ నాయకులు పగిడిమర్రి వీరేశం, చెరుకు శివయ్య గౌడ్, భువనగిరి మాజీ సింగల్ విండో చైర్మెన్ ఎడ్ల సత్తి రెడ్డి, భువనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, వెంకులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి సాధించారు

● **కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసినివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతో ఆయన జీవితం ముడిపడి వుందని, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్ర ఉద్యమం, చేనేత సహకారోద్యమాలలో పాల్గొన్నారని, గొప్ప రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, బిసి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ్మ, సామాజిక కార్యకర్త కడారి వెంకటేశ్, పద్మశాలి పట్టణ అధ్యక్షులు బింగి భిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, పద్మశాలి యువజన సంఘం ప్రతినిధి మిర్యాల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సిద్దుల పద్మ, కార్యదర్శి కొంగరి రవీందర్, కోశాధికారి బింగి రాములు, ఉపాధ్యక్షులు అల్లి బాలలింగం, చిట్టిపోలు శ్రీధర్, జిల్లా గౌరవ అధ్యక్షులు చుంచు నాగభూషణం, దుబ్బ రామకృష్ణ మాదిగ, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సిహెచ్. కృష్ణారెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రావు, భువనగిరి జడ్పిటిసి బీరు మల్లయ్య , ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి: ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని భువనగిరిలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహంవద్ద తెలంగాణ ఉద్యమ నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి , నేత మోత వ్యవస్థాపక అధ్యక్షులు భువనగిరి శ్రీనివాస్ నేత , బీసీ సంఘం జిల్లా నాయకులు సభాకర్ వెంకటేష్ , జిల్లా నాయకులు యాదయ్య ,నరాల జంగయ్య యాదవ్ , వెలిమినేటి సతీష్ , నల్లమాస కుమార్ , గుర్రం సంజీవ, నీల శివ, బెలిధ సత్యనారాయణ, భుషపాక రాజు వివిధ నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొండా లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ప్రభుత్వ న్యాయవాది బొబ్బల కేశవరెడ్డి, జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె వెంకట రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్, సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేర్ పట్టణంలో బుధవారం మంతపురి రోడ్డులోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి,

పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురాహరి , మార్కెట్ డైరెక్టర్లు పాశి కంటి.శీను, పత్తి.వెంకటేష్, కుండే. సంపత్, కోరి కొప్పుల. కృష్ణయ్య, మాజీ సర్పంచులు చింతకింది.మురళి, దాసి. సంతోష్, జంపాల.దశరథ, సీనియర్ నాయకులు మొర్తల. రమణారెడ్డి, బింగి.రవి, గట్టు. రాజు, వస్పరి. బాలయ్య, బేతి.శీను, ఆలేటి. అజయ్, ఎలగందుల. రామ ఋషి, ఆలేరు పద్మశాలి టౌన్ అధ్యక్షుడు బింగి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఐటిపాముల రవీంద్ర,తవుటం నరహరి, ఐటి పాముల సత్యనారాయణ, సాయిని యాదగిరి, ఐటిపాముల కుమారు, గంజి బాల నరసింహ, మిరియాల శ్రీనివాసు, రాపోలు శ్రీనివాసు, ఎక్కల దేవి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాన్ని రాజాపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు బీసీ సంఘం నాయకులు, పద్మశాలి కులస్తులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ సభ్యుడు దాచేపల్లి రాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ఉపాధ్యాయులు బిర్రు సుదర్శన్, ఆయా పార్టీల నాయకులు ఊట్కూరు అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, జర్నలిస్ట్ చీర మహిపాల్, జశ్వంత్, దాచేపల్లి శ్రీనివాస్, రేగు సిద్ధులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: తెలంగాణ తొలి, మలి, చివరి దశ ఉద్యమకారుడు, భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఉన్న బాపూజీ విగ్రహానికి జిల్లా, మండల, పట్టణ పద్మశాలి సంఘం, చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, జిల్లా కార్యదర్శి కైరం కొండ నాగభూషణం, నాయకులు పున్న జగన్మోహన్, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, సంగిశెట్టి సుదర్శన్, వనం విటల్, వనం బిక్షపతి, రాపోలు రాజశేఖర్, బోడ సుదర్శన్, పున్న వెంకటేశం, జేల్లా వెంకటేశం, రాపోలు బలరాం, రమేష్, కోడి పాండు నాథ్, పెండెం వేణు, రాపోలు స్వామి తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి చేనేత రంగానికి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు బుధవారం పురపాలక కేంద్రంలోకొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతిని పురస్కరించుకుని కొండలక్ష్మణ్ బాబూజీవిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన . అనంతరంవ్యాసరచన , వక్తృత్వ పోటీలను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల నుండి రెండు కోట్లతో.మోడెర్న్ ధోబి ఘాటు పనులకు, బ్రాహ్మణ భవన సంఘానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి మున్సిపల్ కమిషనర్ కే నర్సింహారెడ్డి తడక రమేష్ కర్నాటి ధనంజయ రాపోల్ జ్ఞానేశ్వర్ .కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కర్నాటి రవీందర్, దేవరాయకుమార్ ,పెద్దల చక్రపాణి ,భోగ బాణమతి, కో ఆప్షన్ సభ్యులు జల్ద నరసింహ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ జాతిపిత అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, సేవా సమితి అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, చేనేత సహకారసంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహా, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు బడుగు మాణిక్యం, సందగల్ల సతీశ్, గుర్రం రవీందర్, గోశిక చక్రపాణి, పిల్లలమర్రి శ్రీనివాస్, గోశిక బాలరాజు, అమృతం దశరథ, బడుగు బాలరాజు, గోశిక ధనుంజయ, రాపోలు శ్రీరాములు, యాదిరెడ్డి, గుర్రం వెంకటేశం, బడుగు అంజయ్య, జయప్రకాశ్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- రాజాపేట



ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో చేపట్టిన ఆశాల సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18వేలలకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చి పెండింగ్ లో ఉన్న ఇసెంటివ్ నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కర్ల వెంకటమ్మ,గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జిల్లా నాయకులు బబ్బురి పోషెట్టి,ఆశా యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అండాలు,శోబా,ఉపాధ్యక్షురాలు మంజుల,సహాయకార్యదర్శి మహేశ్వరి, కోశాధికారి సావిత్రి, సాంస్కృతిక కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు

భువనగిరి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ కరోనా వంటి క్లిష్ట సమయంలో ఆశా వర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, మండల అధ్యక్షురాలు జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో నిర్మించిన 72 జి ప్లస్ వన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లబ్ధిదారులకు పట్టాలు అందజేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జిల్లా మంత్రి జగదీశ్ రెడ నేతృత్వంలో మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈరోజు లబ్ధిదారులకు ఇస్తుంటే చాలా ఆనందంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో కేఎంవి జగన్నాథరావు, తహసీల్దార్ హరికృష్ణ,ఆర్అండ్‌బీ డీఈ,చౌటుప్పల్ భారస మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి,మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు,సర్పంచ్ ఏలువర్తి యాదగిరి,ఉపసర్పంచ్ కృష్ణ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్ గుండెబోయిన అయోధ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆల్మాసిపేట కిష్టయ్య, శ్రీధర్,కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ -రామన్నపేట

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి.జామీరొద్దీన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని, దళితులకు భూమి పంచలేదని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ పథకాలు అమలు చేయాలని అన్నారు. రాబోవు శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమెనని ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తుక్కుగూడ సభలో ప్రకటించిన ప్రతి నెల 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి క్రింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 గజాలు భూమి, విద్యార్థులకు చదువుల కోసం ఐదు లక్షల రూపాయల గ్యారంటీ, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 4000 రూపాయల పించన్ ఇవ్వనుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బట్టే కృష్ణమూర్తి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, రామన్నపేట మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నడికుడి గణేష్, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మొహమ్మద్ జానీ, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మోటే స్వామి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మేడి శంకరయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, నోముల లింగస్వామి, కంచి మల్లేష్, అంజయ్య, నరసింహ, రిజ్వాన్, సలీం, నామానంది అశోక్, గుండాల రమేష్, మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ- అడ్డగూడూరు

మహిళలకు స్వయం ఉపాధి కోసం డీఆర్ డిఏ సెర్ప్ వారిఆర్థిక రుణాల సహాయంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య కోరారు. బుధవారం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మారోజు భానురేఖ పిండి ,కారం ,పసుపు,మిల్లులను ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ: కల్తీ జరుగకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుతో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర రమేష్, ఎంపిడిఓ చంద్రమౌళి, ఏపిఎం వెంకటేశ్వర్లు ,సిసి యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గిరిబాబు ,గ్రామస్తులు బొమ్మగాని లక్ష్మయ్య, వల్లంభట్ల రవిందర్ రావు ,మాజీ ఎంపిటిసి బొమ్మగాని అంజమ్మ ,మాజీ సర్పంచ్ పొన్నాల చంద్రకళ, వివికే లక్ష్మీకాంత ,వార్డు సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

1న గుమిడేల్లి శతకావిష్కరణ

నవతెలంగాణ -మోత్కూరు

మోత్కూరు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజాభారతి ప్రధాన కార్యదర్శి, కవి గుమ్మిడెల్లి వెంకన్న రాసిన గుమ్మడెల్లి శతకావిష్కరణ కార్యక్రమం అక్టోబర్ 1న మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వైజే ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్టు ప్రజాభారతి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ప్రముఖ అవధాని అవుసుల భాను ప్రకాష్, జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ప్రముఖ కవి వాకిటి రాంరెడ్డి హాజరవుతారని తెలిపారు. కవులు, రచయితలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి ప్రతినిధులు, కవులు మర్రి జయశ్రీ , గాదే వెంకటేశ్వర్లు, ప్రజాభారతి మాజీ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఉప్పలయ్య ,కె.మహేందర్, టి. మనోహరాచారి, బయ్యని రాజు, బి.హనుమంతు, యస్. మనోహర్, కె.యాకయ్య, ఎ. అవిలిమల్లు, బయ్యని వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరులకు దానా పంపిణీ

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో బుధవారం పశువైద్య శాలలో పెంపకం దారులకు దానను పశువైద్య సిబ్బంది పంపిణీ చేశారు. ఒకొక్క యూనిట్ కు రెండు బస్తాల చొప్పున 36మంది లబ్ధి దారులకు 72దానా బస్తాల గొర్రెల పెంపకందారులకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సహకారుల సంఘం జిల్లా డైరక్టర్ జల్లి నరసింహులు, పశు వైద్యాధికారి ,డాక్టర్. చైతన్య కొర్ల కాపర్లు మైల. సాయిమల్లయ్య , మైల. లక్ష్మయ్య, బొడ్డు. సిద్దులు , జెట్ట .సిద్దులు , ఎగ్గిడి. అబ్బులు, జింకల .భరత్ ,మండల. రామ్మూర్తి , బుడిగె. సిద్దులు , పశు వైద్యా సిబ్బంది , రమ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-అత్మకూర్‌ఎం

యాదాద్రి జిల్లా ఆత్మకూరు ఎం మండలం కూరెళ్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఔదార్యం చాటారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యంకావాలనే ఉన్నత ఆశయంతో ముందడుగు వేసి ఆదర్శంగా నిలిచారు. కూరెళ్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేందుకు 4 సీలింగ్ ఫ్యాన్లు, బీరువా, రూ.25వేలువిలువ చేసే సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

సత్య నారాయణ సేవలు చిరస్మరణీయం

ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, జేఏసీ నియోజకవర్గ నాయకులు సుంకరి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడంతో భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర కార్యద నివాళులర్పించారు. పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ,పో రెడ్డి . శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్, వస్పరి.శంకరయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్, మొరిగాడి. చంద్రశేఖర్, టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, టిఎంకే,జేఎఫ్ జిల్లా అధ్యక్షులు యేలుగల .కుమారస్వామి, టీవీ వి,జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకింది. కృష్ణ,తదితరులు ఉన్నారు.

కేవైసీ అనుసంధానం రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా చేయించుకోవచ్చు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రస్తుతం రేషన్(ఫుడ్ సెక్యూరిటీ కార్డు)కార్డులకు కేవైసీ అనుసంధానం జరుగుచున్న దృష్ట్యా కార్డుదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ బుధవారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా బయోమెట్రిక్ చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర కుటుంబసభ్యులు రాష్ట్రంలో ఎక్కడనుంచి అయినా రేషన్ ధుఖానాలనుండి బయోమెట్రిక్ ద్వారా కేవైసీ అనుసంధానం చేయవచ్చని పేరొకన్నారు.

'ప్రభుత్వ పథకాలు అడిగితే కేసులు పెడ్తారా..?'

నవతెలంగాణ-మోత్కూరు

దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ లాంటి పథకాల కోసం పేదలను కాకుండా అధికార పార్టీ కార్యకర్తలు, తమ అనుయాయులనే ఎంపిక చేస్తున్నారని, పథకాల కోసం ఆవేదనతో పేద ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తే అక్రమ కేసులు పెట్టడమేంటని కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు ప్రశ్నించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై స్థానిక ఎమ్మెల్యే కేసులు పెట్టించారని, ఇప్పుడు ప్రజలపై కూడా కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. మండలంలోని దత్తప్పగూడెం, పాలడుగు, అనాజిపురం గ్రామాల ప్రజలు దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకాల కోసం రోడ్ల మీదకొచ్చి ఆందోళనలు చేశారని, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ఎమ్మెల్యే కక్షపూరితంగా 30 మంది అక్రమ కేసులు పెట్టించారన్నారు.ఈ సమావేశంలో నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకట్, ఉయ్యాల అంజయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ బందెల రవి, అవిశెట్టి రాజు, నిమ్మల శ్రీనివాస్, అవిశెట్టి కిరణ్, కూరెళ్ల నర్సింహ, ఎరసానిపల్లి సందీప్, ఆలకుంట్ల రాజు, తొంట నరేష్, తాళ్ల రాము, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం జీపీకార్మికులు మళ్లీ పోరాటానికి సిద్ధం కావాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మె సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం మళ్లీ పోరాటానికి కార్మికుల సిద్ధం కావాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా జేఏసీ చైర్మెన్ దాసరి పాండు, జిల్లా కన్వీనర్ పైల గణపతి రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా గ్రామాల్లో పని చెస్తూ గ్రామాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనము సరిపడక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదన్నారు. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు జిల్లా జేఏసీ కన్వీనర్ పొట్ట యాదమ్మ, బందెల భిక్షం, యాదగిరి, స్వామి, ఎల్లమయ్య యాకయ్య కిష్టయ్య, రమేష్, బాలయ్య, అనిత, ఎల్లమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్‌పై సమాధానం చెప్పాలి

● **ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్**

నవ తెలంగాణ-ఆలేరు టౌన్



రెండేండ్ల క్రితం ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిందని ఆలేరు రహదారి బంగ్లాలో ప్రకటించిన ఎమ్మెల్యే. గొంగిడి సునీత,రాష్ట్రంలో నాలుగు కొత్త రెవెన్యూ డివిజన్ లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, అందులో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఎందుకు లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే ను ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం నాడు ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి ని డిమాండ్ చేస్తూ , ఆలేరు రైల్వే గేట్ లో, రెండవ రోజు నిరవధిక ధర్నా నిర్వహించారు .ధర్నాకు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.ధర్నా కొనసాగింపుకు ముందు,నాటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలను ఉద్యమంలో నడిపిన జేఏసీ చైర్మెన్ సుంకరి సత్యనారాయణ అకాల మరణం పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు,ఆర్.జనార్దన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి.బాలరాజు,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్ష పతి, బీ జే పీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సీపీఐ (ఎంఎల్)జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, బీ ఎస్ పీ ఆలేరు నియోజక వర్గ నాయకులు మొరిగాడి శ్రీశైలం, వై ఎస్సార్ టీ పీ జిల్లా నాయకులు, గ్యార. నరేష్ మాట్లాడుతూ,ప్రజల పట్ల,ఆలేరు అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని , ఆలేరు ఎమ్మెల్యే సునీత,సంపాదనే ధ్యేయంగా,ఆలేరు ప్రాంత ప్రజలను వెనకబాటుకు గురి వస్తున్నారని ఆరోపించారు.ఆలేరు లో ఎప్పటి నుండో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను, వేరే ప్రాంతానికి తరలించకపోవడమే అభివృద్ధి గా బావిస్తుందని విమర్శించారు. ఆలేరు నియోజక వర్గ కేంద్రంను అభివృద్ధి చేయకుండా,ఇతర ప్రాంతాలు అభివృద్ధి ఎలా చెందుతాయని ప్రశ్నించారు.ఆలేరు లో ఉన్న 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను పదిహేను పడకల హాస్పిటల్ గా చేయడం న్యాయమా అని నిలదీశారు. వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,ఆయా పార్టీల,ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,వట్టిపల్లి. శ్రీనివాస్ గౌడ్,యేలుగల. కుమారస్వామి, బేజాడి.కుమార్,ఇక్కిరి .సహదేవ్,కామిటికారి అశోక్, చొల్లేటి ప్రకాష్,తుంగ కుమార్, టంగుటూరు సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, పద్మ సుదర్శన్, చింత కింది. కృష్ణ, మైలారం సత్తయ్య,సాదుల శ్రీకాంత్,కొల్లూరి రాజయ్య,బొడ్డు ఆంజనేయులు, శికిలం వెంకటేష్,నమిలే అంజిబాబు,బడుగుల జహంగీర్,మామిడాల సోమయ్య, బందెల సుభాష్, ఎం.ఏ.ఎగ్బాల్,పేరపు రాములు,నవీన్, చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, తెడ్డు ఆంజనేయులు,మామిడాల బాలమల్లేష్, ఇక్కిరి కుమార్, మార్జోడు సిద్దేశ్వర్,పాకాల నరేష్, సముద్రాల కల్పన, శికిలం కుమారస్వామి, పంగ .మేఘరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

● **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్**

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరుటౌన్

రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజ్ గౌడ్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు 17 రోజులుగా సమ్మె చేస్తుంటే దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కలయాపన చేస్తుందన్నారు.

సమస్యలు పరిష్కారం చేయకుండా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్స్ కు పది లక్షల రూపాయలు ఆయాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ. ఇక్బాల్ ,సిఐటియు మండల కార్యదర్శి ధూపటి .వెంకటేశ్ ,సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి. రమేష్ ,సిఐటియు మండల కార్యదర్శి సంగీ. రాజు , రైతు సంఘం మండల నాయకులు గనగాని. మల్లేశం ,అంగన్వాడి సెక్టార్ నాయకులు లక్ష్మి ,గంగుల. రమ, అనురాధ,స్వర్ణలత, పద్మ, విజయ ,శాంత ,కళమ్మ ,సంపూర్ణ ,సరిత, నర్సమ్మ ,ఉపేంద్ర , సిహెచ్ .సరిత తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: రాజాపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ కు బీజేపీ జిల్లా నాయకులు అశోక్ గౌడ బాల్రెడ్డి రాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న ,టీచర్స్ భాగ్యలక్ష్మి, శోభారాణి, మాధవి, భూలక్ష్మి, దేవిక, చంద్రకళ, సుజాత, రజిత, ఆయాలు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 17వ రోజు కొనసాగింది. మద్దతుగా తుర్కపల్లి మండల కేంద్రం నుండి వెంకటాపురం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడారు.. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రకు మద్దతుగా రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య ,సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి, శ్యామల, పి సునీత, స్వరూప, కే సుజిత ,లావణ్య, రజిని ,భాగ్య, స్వప్న, క్రాంతి ,జ్ఞానేశ్వరి ,పరమేశ్వరి ,బాలమణి, రమ్య అనిత, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమం బుధవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ టీచర్లు ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రమ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రూ.25వేల విరాళం అందజేత

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో వినాయక స్వామి (గణేష్) మండపం నిర్మాణం కోసం సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు రూ.25 వేల ఆర్థిక సహాయం మండప నిర్మాణ కమిటీకి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన. భాను ,ప్రవీణ్, రాజేష్ , రాజు , వంశీ , గడ్డం.ఇస్తారి, పోతారం. కనకయ్య ,బై రోజు. నవనీత చారి , ఉడుగుల. పరుశరాములు, వడ్ల. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-తుంగతుర్తి



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండలానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.2.5 లక్షల విలువగల చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బత్తుల జలంధర్, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఇన్‌చార్జి గునిగంటి సంతోష్ ,పూసపల్లి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా మడిపెద్ది నవీన్, గోపగాని వెంకన్న బల్లెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామరం



మండలంలోని ప్రతి గ్రామంలో గణేష్ నవరాత్రులను శోబాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నవ తెలంగాణ తో మాట్లాడుతూ దగ్గర ఉన్న చెరువులో నిమజ్జనం చేసి పోలీసులకు సహకరించాలన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు చూడాలని సూచించారు.నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని, ప్రశాంత వాతావరణంలో గణనాథుని సాగనంపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

అధికారం ముసుగులో అవినీతి..!

- టీఎన్జీఓ ఎస్ అధ్యక్షుడా.. అక్రమాలకు పాత్రుడా..!
- వ్యవసాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సస్పెండ్
- సస్పెండ్ కాపీని జిల్లా అధికారులకు పంపిన కమిషనర్

అధికార పార్టీకి అండదండగా ఉంటున్న ఓ టీఎన్జీఓఎస్ నాయకుడు, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ అటు టీఎన్జీఓఎస్ యూనియన్‌లోనూ, ఇటు వ్యవసాయ శాఖ కార్యాలయంలోనూ నిబంధనలకు పాతర వేసి ఇష్ట రీతిగా వ్యవహరించిన తీరు బహిర్గతమై అధికారి సస్పెండ్‌కు గురైన సంఘటన జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇన్నాళ్లు టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షులుగా.. వ్యవసాయ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా బాధ్యతగా విధులు నిర్వహిస్తూ.. అవినీతికి పాల్పడి సస్పెండ్ కావడం ఏంటని పలువురు అధికారులు, ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు. సదరు అధికారి ప్రస్తుతం సస్పెండ్ కావడంతో ఇన్నాళ్లు తన వెంట ఉన్న అధికారులు, ఉద్యోగులు తమ మనసులోని మాటను బయటపెట్టారు. ఎప్పుడు.. ఎక్కడ నిబంధనలకు అనుగుణంగా సదరు నాయకుడు వ్యవహరించలేదని టీఎన్జీఓఎస్ నాయకునిగా సూపరింటెండెంట్ హోదాలో అధికారిగా నిబంధనలకు పాతర వేసి నడుచుకున్నాడంటూ మండిపడుతున్నారు. నాయకుని రీతిలో ఇష్టారీతిగా వ్యవహరించాడని ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా టిఎన్జిఓఎస్ అధ్యక్షులు గా వ్యవసాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ఓ అధికారి ఎన్ఎఫ్ఎస్ఎం (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్) జాతీయ ఆహార భద్రత పథకం కు సంబంధించిన చెల్లింపులు.. లావాదేవీలకు సంబంధించి 11,90651 రూపాయలు మళ్లీ మళ్లీ చెల్లింపులు జరిపారని, గత నాలుగు సంవత్సరాల క్రితం సీనియర్ అసిస్టెంట్ నుండి సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందిన అనంతరం ప్రస్తుత సీనియర్ అసిస్టెంట్ హోదాలో ఉన్న ఉద్యోగికి ప్రస్తుతం సస్పెండ్ అయిన అధికారి కొత్త రికార్డులను అందజేసి పాత రికార్డులను అందజేయకపోవడం, తదితర విషయాలు తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం. రఘునందన రావు దృష్టికి వెళ్లడంతో కమిషనర్ సంబంధిత సూపర్డెంట్ ను సస్పెండ్ చేస్తూ మంగళవారం సస్పెండ్ కాపీని జిల్లా అధికారులకు పంపించారు.అయితే సంబంధిత సస్పెండ్ అయిన అధికారి విషయం బయటపడకుండా తిరిగి విధుల్లో చేరేందుకు అధికార పార్టీ నాయకులు, టీఎన్జీఓఎస్ యూనియన్ రాష్ట్ర కమిటీతో చర్చలు జరుపుతున్నాడని అప్పటివరకు విషయం బయటకు రాకుండా మీడియా ను మేనేజ్ చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. అయితే గత నాలుగు సంవత్సరాల క్రితం వరకు రికార్డులను అందజేయని సదరు అధికారి సస్పెండ్ కాఫీ అందడంతోనే రికార్డులను కార్యాలయంలో అందజేసినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని పలువురు ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం.



PROCEEDINGS OF THE COMMISSIONER OF AGRICULTURE

OFFICE OF THE COMMISSIONER AND DIRECTOR OF AGRICULTURE TELANGANA STATE, HYDERABAD

Present: Sri M.Raghunandan Rao, I.A.S.,

ORDER:-

(Issued under the order of Commissioner of Agriculture, Telangana,Hyderabad)

అన్ని ఆరోపణలే...

యూనియన్ నాయకుడి హోదాలో ఉండి ప్రతి ఉద్యోగికి అండదండగా ఉండాల్సిన అధికారి ఏకపక్షంగా వ్యవహరించేవాడని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. తాను చెప్పిన మాట వినకుంటే ఇక అంతే సంగతులని వాళ్ల అంతు చూసే వరకు వదిలిపెట్టడని ఆరోపణలు ఉన్నాయి. అందులో కొన్ని గమనిస్తే...సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం లో పనిచేస్తున్న ఓ వార్డెన్ ఆరోగ్య సమస్య ఉందనే కారణంతో నల్లగొండ జిల్లా నిడమానూరు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ కి డిప్యూటేషన్ పై రావడంలో ఈ అధికారి పాత్ర ఉందని, అంతేకాకుండా మరో మూడు హాస్టలకు ఇన్చార్జి బాధ్యతలను కూడా ఇప్పించాడని అయితే ఆరోగ్య సమస్యపై బదిలీపై వచ్చిన వార్డెన్ కు అదనంగా మూడు హాస్టలను ఎలా అప్పగిస్తారు.? అంటూ పలువురు వార్డెన్లు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై ఎస్ఎఫ్ఐ నాయకులు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విచారణ చేపట్టాలని కోరారు. అంతేకాకుండా గత కొద్ది రోజులకు క్రితమే టీఎన్జీఓ ఎస్ లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించిన ఓ ఏఎస్‌డబ్ల్యూఓకు బదిలీపై వచ్చిన వార్డెన్‌కు తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగిందని తెలిసింది. అంతేకాకుండా టీఎన్జీఓఎస్ నాయకుడు సూర్యాపేట జిల్లా కు చెందిన వార్డెన్ కు నల్లగొండ జిల్లా టిఎన్జీఓఎస్ యూనియన్ లో కీలక పదవి అప్పగించడం కూడా పలు ఆరోపణలకు దారితీసింది. సూర్యాపేట జిల్లా వాసికి నల్లగొండ జిల్లా యూనియన్ లో ఎలా పదవిని కట్టబెడతారు అంటూ ప్రశ్నిస్తున్నారు.నల్లగొండ జిల్లా ఉద్యోగులు నాయకునిగా పనిచేయడానికి పనికిరారా అంటూ మండిపడుతున్నారు.

ఇదే కాకుండా ప్రస్తుతం తమ హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం సమ్మె చేస్తున్న వివిధ ఉద్యోగుల, కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్నాడని, భయభ్రాంతులకు గురిచేసి తన యూనియన్ వైపు లాగేసుకొని సమ్మె విచ్చినానికి పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై ఓ సమ్మె కు నాయకత్వం వహిస్తున్న ఓవర్గం నాయకుడు సదరు అధికారికి గతంలోనే పద్ధతి మార్చుకోవాలని హితవు పలికినట్లు సమాచారం.

జిల్లాను విడిచి వెళ్లరాదు...

గతంలోని రికార్డులను పూర్తిగా ప్రస్తుత సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగికి అందించే వరకు సస్పెన్షన్ లో ఉంటాడని కమిషనర్ సస్పెండ్ కాపీలో పేర్కొన్నారు. అంతేకాకుండా ముందస్తుగా తన అనుమతి లేనిదే జిల్లాను విడిచి వెళ్ళరాదని, కార్యాలయంలోని అందుబాటులో ఉండాలని, జీవనాధార భత్యం చెల్లించాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం. రఘునందన రావు సస్పెన్షన్ ఉత్తర్వులో పేర్కొన్నారు.

నిన్న ఉదయం నుండే అమల్లోకి...

శ్రవణ్ (ఇన్‌చార్జి వ్యవసాయ శాఖ జెడి)

సూపరింటెండెంట్ సస్పెండ్ అయినా మాట వాస్తవమే. మంగళవారం ఉదయం నుండే అమల్లోకి వచ్చింది. రికార్డులను అందజేస్తానని చెప్పారు.

అవన్నీ అవాస్తవం....

శ్రవణ్ కుమార్ (సస్పెన్షన్ సూపరింటెండెంట్ వివరణ)...

అవన్నీ అవాస్తవం.నాపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను ఏ తప్పు చేయలేదు. గతంలో పనిచేసిన జిల్లా అధికారి రైతులకు సరైన న్యాయం చేయలేదు.ఆ అధికారిని ప్రశ్నించినందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. నేను అన్ని రికార్డులను అందజేశాను.

పర్యాటక దినోత్సవాన్ని పండుగలా చేసుకోవాలి



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భువనగిరి ఖిల్లా వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్భుతమైనటువంటి కట్టడాలు, వింతలు, విశేషాలు కలిగినటువంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీనిలో ప్రజలందరూ కూడా భాగస్వాముల్యు కావాలన్నారు. పర్యాటక కేంద్రాలు ప్రజలందరికీ తెలిసే విధంగా దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచి జిల్లాకు పరిచయం చేస్తూ జిల్లాలో అద్భుతమైనటువంటి మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము, రాచకొండ ప్రాంతము, కొలనుపాక, జైన్ మందిరము, తెలంగాణ తిరుపతిగా ఉన్నటువంటి యాదగిరిగుట్టను అత్యంత శిల్పకళా వుట్టిపడే విధంగా ప్రభుత్వం 1300 కోట్లతో నిర్మాణం, పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దిందన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్‌ను 200 ఎకరాలలో బృందావన్ గార్డెన్ ను ఏర్పాటు చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజనేయులు మాట్లాడుతూఅంతరించిపోతున్నటువంటి కళలను సంప్రదాయాలను వెలికి తీసేందుకు జానపద నృత్యాలు యక్షగానం సంప్రదాయం నృత్యాలు ఏర్పాటు చేస్తుందన్నారు. .అనంతరం యక్షగానం, క్లాసికల్ డాన్సును సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఎస్సే రైటింగ్ , డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ,సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆఫీస్ ఏఓ మందాడి ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు వెంకట రెడ్డి, రమేష్ రాజ్ ఎజీయం జంగయ్య, వినోద్, సిబ్బంది మురళి సైదులు జయ శ్రీనివాస్, రేణుక, కైసర్ అభినవ్ రెడ్డి అభినవ్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని నిర్మించుకోవడం శుభపరిణామం

- మార్కెటింగ్ చేస్తూనే.. సేవలు మరింత ఉధృతం చేయాలి
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లాభాల లాభాల బాటలో నడుస్తూనే భూమిని కొనుగోలు చేసి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం శుభపరిణామమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భువనగిరి రోడ్డులో సహకార సంఘం నూతన భవన నిర్మాణ పనులకు స్థాపన చేశారు. అనంతరం పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాబార్డ్ నుండి రుణం పొంది ఆరు నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపించడం అభినందనీయం అన్నారు. ఈనెల 29న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి రామన్నపేటలో పర్యటించనున్నందున విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని పద్మశాలి కాలనీలో ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 10 లక్షల తో నిర్మించనున్న స్వర్ణకారుల సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, వైస్ ఎంపీపీ నాగేటి ఉపేందర్, డైరెక్టర్లు పైళ్ళ వెంకటరెడ్డి, కన్నెకంటి



వెంకటేశ్వర చారి, కల్లూరి సైదమ్మ అంకమ్మ కొమ్ము అంజమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, పిట్టె కృష్ణారెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, చెరుకు సోమయ్య, నాయకులు పున్న జగన్మోహన్, అంతటి రమేష్, కందుల హనుమంతు, కన్నెబోయిన ఐలయ్య, బత్తుల శంకరయ్య, పున్న వెంకటేశం కూనూరు ముత్తయ్య, కన్నెబోయిన ఐలయ్య, మందడి సాగర్ రెడ్డి, పోతరాజు సాయి, జాడ సంతోష్, బొక్క పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

అసత్య ప్రచారము మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే తప్పుడు ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఇద్దరు అన్నదమ్ములు పొలం పంచాయతీ లో గొడవపడి కొట్టుకోవడం జరిగిందని, ఈ ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులేనని, అయితే ఈ దురదృష్టకర సంఘటనలో బుధవారం తెల్లవారుజామున గుగులోతు వాచ్యా(40) మరణించడం జరిగిందని, ఈ ఘటనను చింతలపాలెం మండల కాంగ్రెస్ నాయకులు రాజకీయ రంగు పూసి హుజూర్నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారి పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఖబర్దార్ మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ షేక్ ఆయేషా అమీర్ సాబ్, ఎంపీపీ కొత్త మధ్ది వెంకటరెడ్డి, జడ్పిటిసి చంద్రకళ సైదిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కొత్తగూడెం సర్పంచ్ లక్ష్య నాయక్, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రామకోటి రెడ్డి, మైబెల్లి, అంకిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమ్ము, పూర్ణచంద్రరావు, శ్రీనివాస్ యాదవ్, రఫీ, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ అసమర్ధతతోనే గ్రూప్ -1 పరీక్ష రద్దు

- టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేయాలి
- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత పాలన వల్లనే గ్రూప్-1 పరీక్ష రద్దు అయ్యిందని, నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని వెంటనే టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష రద్దు ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల బతుకులు నీటి మీద బుడగలాగే మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏటా రెండు లక్షల ఉద్యోగాలు అటకెక్కి కూర్చున్నాయన్నారు. గ్రూప్-1 పరీక్షలు రెండు దఫాలుగా నిర్వహించినా టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యంతో మొదటి దశ పేపర్ లీకేజీ కావడం, రెండవ దశలో నియమాలకు వ్యతిరేకంగా పరీక్షలు నిర్వహించడం ప్రభుత్వ వైఫల్యానికి ప్రత్యక్ష కారణంగా కనిపిస్తుందని వివరించారు. సామాజిక తరగతులకు ఇచ్చే రుణాలు ప్రభుత్వ పథకాలుగా కాకుండా పార్టీ కార్యకర్తలకు ఇచ్చే పథకాలుగా మారిపోయాయన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని,గ్రూప్1 అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేన్న. రాజేష్ అధ్యక్షత నిర్వహించిన ఈ దీక్షలో పట్టణ కార్యదర్శి భువనగిరి. గణేష్, వడ్డేమాన్ . విప్లవ కుమార్, మాదాని. నవీన్, పల్లి .ప్రశాంత్ , కె .ప్రేమ్



కుమార్, కాముని. ప్రసాద్ ,కందుల. నాగరాజు, కత్తి .నాగరాజు, దండు. నాగరాజు, కత్తి. రాజు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం. వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి. బాలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల. నరేష్ , ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ .ఇక్బాల్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుపాటి. వెంకటేష్, సీఐటీయూ నాయకులు సంగీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆస్పత్రి

- సాకారం చేసిన యువ నాయకులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్
- మంత్రుల రాకతో నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయా..!
- 29న 100 పడకల ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్ సిస్టం, బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఎంతో మంది నాయకులు వస్తున్నారు, పోతున్నారే తప్ప నియోజకవర్గ ప్రజల కోసం పరితపించే నాయకులు గాదరి కిషోర్ కుమార్ ఒక్కరే అనడంలో సందేహం లేదు.అందుకే గత ఆరు దశాబ్దాల కాలంలో ఎవరు సాహసించని,అభివృద్ధి చేసి చూపించారు. ఏ నియోజకవర్గ ప్రజలైన, రాష్ట్ర ప్రజలైన కోరుకునేది ఒక్కటే, నాణ్యమైన విద్య ,వైద్యం అవి అందించిన ఘనుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్.తుంగతుర్తి నియోజకవర్గం అంటేనే అభివృద్ధికి ఆమడ దూరంలో, బీడు భూములతో, ఫ్యాక్షన్ రాజకీయాలతో, సమస్యలతో కొట్టుమిట్టాడే నియోజకవర్గంగా పేరు ఉంది.అలాంటి తుంగతుర్తి నియోజకవర్గాన్ని నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చేసిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్. తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఏలిన మల్లు స్వరాజ్యం, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మోత్కుపల్లి నరసింహులు లాంటి దశాబ్దాల అనుభవం కలిగిన రాజకీయ నాయకులు సాధించలేని,చేయలేని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలోనే జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థి నాయకులు కిషోర్ కుమార్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.నాడు రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొని, నేడు నియోజకవర్గ అభివృద్ధి కోసం,నియోజకవర్గ ప్రజల కోసం, ఏమి కావాలో, ఎలా అభివృద్ధి చేయాలో నిరంతరం కృషి చేసే నాయకులు కిషోర్ కుమార్.





నియోజకవర్గ ప్రజలకు అతి చేరువలో వైద్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది అనడంలో సందేహం లేదు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ రహదారికి దూరంగా కనీస రోడ్డు సౌకర్యాలు లేని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అనారోగ్యానికి గురైన ,ఏ ఆపద వచ్చినా వైద్యం కోసం సూర్యాపేట, ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి.నేడు ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తో ఆరు మండలాల ప్రజలకు అందుబాటులో వైద్యం.ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి అనంతరం వాటి గురించే ఆలోచించని నేతలు ఉన్న ఈ రోజుల్లో ,ఇచ్చిన హామీకి కట్టుబడి 100 పడకల ఆసుపత్రి నిర్మించడానికి చేసిన కృషికి తుంగతుర్తి ప్రజానీకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఇప్పటికే మండల పరిధిలోని పలు గ్రామాల్లో పల్లె దవఖానాలను ఏర్పాటు చేసి డాక్టర్లు నియమించడం జరిగింది.ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేశారు. రావులపల్లి కర్కాల బ్రిడ్జి నిర్మాణం, ఎస్సారెస్పీ కాలువల మరమ్మత్తులు, రోడ్ల నిర్మాణం, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, నూతన గ్రామపంచాయతీ భవనాలు ,అంగన్వాడీ భవనాలు, గిరిజన తండాలకు పూర్తిగా బీటీ రోడ్లు, గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ భవనాలు లాంటి ఎన్నో అనేక అభివృద్ధి పనులను మంత్రుల సహకారంతో పూర్తి . ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపిన యువ నాయకులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్. రాజకీయాలకు అతీతంగా సాగుతున్న అభివృద్ధికి ప్రజలు అండగా నిలిచి, మూడవసారి గులాబీ జెండా ఎగరవేయాలని అప్పుడే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ,ముఖ్యమంత్రి కేసీఆర్ అయ్యేలా అందరూ కృషి చేయాలని నియోజకవర్గ ప్రజల మాట.

రైతులందరికీ రుణమాఫీ

- పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం కింద 490 మంది రైతులకు రూ.2 కోట్ల 33 వేలు మాఫీ వచ్చిందని చైర్మెన్ జక్కడి జంగారెడ్డి అన్నారు.బుధవారం నారాయణపురం పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం చైర్మన్ జంగారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడారు.రుణమాఫీ అయిన లబ్ధిదారులకు



తిరిగి కొత్త రుణాలు ఇస్తామన్నారు.రైతులకు ఎప్పటికప్పుడు ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.ఈ సందర్భంగా సీఈవో 2022- 23 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు.జమా ఖర్చులను ఆమోదించారు.2023 -24 అంచనా బడ్జెట్ ను సభలో ప్రవేశపెట్టారు.ఆమోదించారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య,చెరుకుపల్లి నరసింహ, గడ్డం పాపమ్మ,రైతులు,సెక్రటరీ శేఖర్, సిబ్బంది శంకర్, వెంకటేష్,యాదయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి మధ్యాహ్నా భోజన కార్మికుల నిరసన

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మధ్యాహ్నా భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు మరియు పెంచిన వేతనాలు పూర్తిగా కార్మికుల బ్యాంక్ ఖాతాలలో జమ చేసే వరకు సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. బుధవారం రోజున మధ్యాహ్నా భోజన వంట కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నా భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 7వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. 7వ రోజు జరుగుతున్న సమ్మెకు డిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు ఉప్పల ముత్యాలు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, మధ్యాహ్నా భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు చిగుర్ల లింగ%శీ%, కాశపాక దయాకర్, ఎల్లంకి మహేష్, దాసరి లక్ష్మయ్య, వంట కార్మికులు నిర్మల, సంధ్య లక్ష్మీ, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కృష్ణవేణి, లలిత లు పాల్గొన్నారు.



చెవిలో పూలు ధరించి మిషన్ భగీరథ కార్మికుల మౌన దీక్ష

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ , రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు టార్చ్ లైట్ ఇవ్వాలనీ సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులు చెవిలో పువ్వులు ధరించి మిషన్ భగీరథ కార్మికుల మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు గుర్తింపు కార్డ్ లేక పోలీసులు ఇతరులు అడిగిన కనీసం గుర్తింపు కార్డ్ లేదని తక్షణమే గుర్తింపు కార్డ్ ఇవ్వాలని ,టార్చ్ లైట్ లేక పాము కాట్లకు గురైనారని ప్రమాదాల నుండి కాపాడాలని, సేఫ్టీ మేజర్స్ ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు నాయకులు , చంద్ర మౌళి,మైసయ్య ,డి రవి ,మహేష్ , శ్రీకాంత్, సుక్క రాజు ,ఏ వేకటేశ్ ,రాజు ,మహేష్ యాదగిరి, ప్రవీణ్,రాములు రాజు,కర్ణకార్,ప్రశాంత్ సంతోష్ కోండల్ అశోక్,భాస్కర్ ,మహేందర్, జంగయ్య,సురేష్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు దూపటి రవీందర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాకూబ్ నాయక్ పాల్గొన్నారు.

కబడ్డీ జిల్లా జట్టుకి గుండాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గుండాల



67వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 కబడ్డీ పోటీలలో జిల్లా స్థాయి జట్టుకి జడ్పీహెచ్ఎస్ గుండాల విద్యార్థి వరికుప్పల మనోజ్ కుమార్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఐ గిరివర్ధన్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక ఇవ్వడం అభినందనీయమని,జిల్లా జట్టులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో రాణించాలని వారు ఆకాంక్షించారు.అనంతరం మనోజ్ కుమార్ ని ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మెర్సీ గ్రెసి,రామకృష్ణ,హరిత,స్వప్న,జగన్,రవి,మహేష్,భాగ్యలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఓట్ల పండుగలు

- ఊరు, వాడ సందడే సందడి
- పోటీలు పడి అన్నదానాలు
- మండపాల ఖర్చంతా అభ్యర్థులదే
- వచ్చే దసరా, దీపావళికి ముందస్తు ప్లాన్
- ప్రచారంలో దూసుకెళ్తున్న ఆశావాహులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆ పార్టీల నాయకులు ప్రజలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం వచ్చిన, రాబోయే పండుగలను అవకాశం గా తీసుకొని జనంలోకి వెళ్లేందుకు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నారు. జనం అడగకపోయినా వారి వద్దకు వెళ్లి మీకేం కావాలో చెప్పండి అంటూ అడిగిమరీ ఇస్తున్నారు. మాకేం వద్దులే అంటే... ఊరుకోకుండా ఎలాగైనా మా సహకారం మీరు తీసుకోవాలని అని బలవంతం చేసి మరి అందిస్తున్నారు. పండుగలను అవకాశంగా ఉపయోగించుకొని ఓటరును తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. దీంతో ఉత్సవాలు వేడుకలు జరిపే కమిటీలకు పైసా చందా వసూలు, ఖర్చు చేయకుండానే ఉత్సవాలు ఘనంగా జరిగిపోతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇదే తంతు కొనసాగింది.

గణేశ్ ఉత్సవాల్లో అన్నదానాల పోటీ

ప్రస్తుతం గణేష్ ఉత్సవాలు జరుగుతుండడంతో ఆశావాహులు అభ్యర్థులు పోటీపడి మరి అన్నదానాలు చేస్తున్నారు. అన్నదానాలకు అయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తూ ప్రజలను మచ్చిక చేసుకుంటున్నారు. ఎంతమందికి అన్నదానాలు చేస్తున్నారు..బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయల ఏమేమి కావాలో వాట్సప్ ద్వారా సమాచారం తెప్పించుకొని అట్టి సామాన్లను మండపాలకు నేరుగా అందిస్తున్నారు. అన్నదానాలు జరిగే రోజు మండపాల ముంగిట భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని ప్రచారం పొందుతున్నారు. మరి కొన్ని చోట్ల ఆయా మండపాలకు అయ్యే ఖర్చు ఆశావాహులు, అభ్యర్థులే భరిస్తున్నారు. ఆయా మండపాల వద్దకు వెళ్లి నేతలు నేరుగా కమిటీ సభ్యులతో మాట్లాడి ఖర్చంతా తామే పెట్టుకుంటామని ఒత్తిడి చేసి మరి ఖర్చు చేస్తున్నారు. కమిటీ సభ్యులు ఆశించిన కంటే రెట్టింపులో ఖర్చు పెడుతూ తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల వేలాది రూపాయలకు ఖర్చుపెట్టి శాశ్వత మండపాలు కూడా ఏర్పాటు చేయించారు. బుధవారం గురువారం నిమజ్జనానికి చివరి రోజు కావడంతో నేతలు పెద్ద ఎత్తున పోటీపడి మరి అన్నదానాలు చేశారు.

దసరా, దీపావళికి ముందస్తు ప్లాన్

అక్టోబర్ నవంబర్‌లో జరిగే దసరా దీపావళి పండుగలు కూడా తమకు అనుకూలంగా మలుచుకునేందుకు అభ్యర్థులు ఆశావాహులు ముందస్తు ప్లాన్ చేసుకుంటున్నారు. ఖర్చు ఎంతైనా భయపడకుండా ఇంటింటికి తమ తాయిలాలు వెళ్లాలని ఆలోచనలతో పక్క ప్లాన్ రూపొందిస్తున్నారు. దసరా పండుగకు ప్రతి ఇంటికి చికెన్ మటన్ అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు ఇంటికి ప్రతి ఒక్కరికి కిలో మటన్ చొప్పున, ఓటర్ల ప్రతి ఇంటికి కిలో నుంచి రెండు కిలోల చికెన్ అందించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. నేరుగా చికెన్ మటన్ అందించకుండా ఇంటింటికి వెళ్లి టోకెన్ ఇవ్వాలని దాని ద్వారా పట్టణంలో ఏ చికెన్, మటన్ దుకాణానికి వెళ్లి నేరుగా తెచ్చుకునే వీలు కల్పించే అవకాశం ఉంది. ఈ విషయంపై అన్ని చికెన్ మటన్ దుకాణాలు దారులకు సమాచారం అందించనున్నారు. టోకెన్ తెచ్చిన వారికి చికెన్, మటన్ ఇవ్వాలని పండుగ మరుసటి రోజున సమర్పించిన టోకెన్ ఆధారంగా బిల్లు చెల్లిస్తామని ముందస్తుగానే దుకాణదారులతో ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. మరి కొందరు ప్రతి ఇంటికి 500 నుంచి 1000 రూపాయలు తగ్గకుండా టపాసులు అందించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇప్పటికే టపాసుల హెూల్‌సేల్ దుకాణదారులకు ముందుసు సమాచార ఇచ్చి ఉంచినట్లు తెలుస్తుంది.

ఖర్చులకు వెనకాడని నేతలు

రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో అధికార ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థులు ఆశావాహులు పెద్ద ఎత్తున ఖర్చులు పెడుతున్నారు. ఎవరు ఏమి అడిగినా కాదనకుండా ఇస్తున్నారు. ప్రతి మండపం వద్ద అన్నదానానికి కనీసం 40 నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టారు ఒక్కొక్క ఆశావాహి, అభ్యర్థి కనీసం 30 నుంచి 40 మండపాల వద్ద అన్నదానాలు చేశారు. అన్నదానాలకే లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు అర్థమవుతుంది. ఆడపిల్లల వివాహాలకు భోజన సదుపాయాలతో పాటు నగదు ఇతర సామగ్రి అందజేస్తున్నారు. వీటిని అన్నిటిని కలిపి ఇప్పటికే ఒక్కొక్కరు కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు సమాచారం. రానున్న పండుగలకు పెద్ద ఎత్తున ఓటర్లకు తాయిలాలు ఇచ్చినందుకు సిద్ధమవుతున్నారు. దీనికిగాను ఇప్పటికే కోట్ల రూపాయలు పక్కకు తీసి ఉంచినట్లు ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. పార్లమెంట్ నియోజకవర్గం రెండు చొప్పున బీసీలకు టికెట్లు ఇవ్వాలని కోరుతూ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గెలుపు గుర్రాల పేరుతో సర్వేలు నిర్వహించి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిని, అసంతృప్తులకు తిరిగి పార్టీలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గ్రూపు విభేదాల కారణంగా కాంగ్రెస్ పార్టీ విడిచి వెళ్లిన కుంభ అనిల్ కుమార్ రెడ్డిని తిరిగి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆయనతో మంతనాలు జరిపి తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చారు. కుంభం వెళ్లిన తర్వాత భువనగిరి సీటుపై బీసీలు ఆశలు పెంచుకున్నారు. కుంభం రావడంతో బీసీలు తమకే కేటాయించాలని బుధవారం ఢిల్లీ బాట పట్టారు.

- కాంగ్రెస్ లో మొదలైన గ్రూపు రాజకీయాలు...
- కుంభంకు టికెట్ ఇవ్వొద్దని స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మధుయాష్కిని కలిసిన పంజాల
- బుధవారం ఢిల్లీకి వెళ్లిన బీసీ నేతలు



ఢిల్లీకి... భువనగిరి బీసీ రాజకీయం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పార్లమెంట్ నియోజకవర్గం రెండు చొప్పున బీసీలకు టికెట్లు ఇవ్వాలని కోరుతూ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గెలుపు గుర్రాల పేరుతో సర్వేలు నిర్వహించింది. ఇతర పార్టీల అసంతృప్తులను, పార్టీ నుండి వెళ్లిన వారిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో గ్రూప్ విభేదాలు కాంగ్రెస్ పార్టీ విడిచి వెళ్లిన కుంభ అనిల్ కుమార్ రెడ్డిని పీసీసీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిని తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలని ఇటీవల పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భువనగిరిలో కుంభంకు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ బైకు ర్యాలీ నిర్వహించారు. స్వాగతం సంగతి సరే కానీ బీసీల సంగతి తేల్చండి అంటూ పంజాల రామాంజనేయులు గౌడ్, ప్రమోద్‌కుమార్ ఇటీవల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మధుయాష్ గౌడ్‌ను కలిశారు. కలిసి కుమార్ అనిల్ కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వద్దని కోరినట్లు సమాచారం.బుధవారం గాంధీభవన్‌లో వారు రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యరావుఠాకూర్, సీఎల్పీనేత బట్టివిక్రమార్కలను కలిశారు.

కాంగ్రెస్ లో మొదలైన గ్రూపు రాజకీయాలు...

కర్ణాటక రాష్ట్రంలో గెలుపు ఊపుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలు ఉత్సాహం వచ్చింది. తెలంగాణలో ఏలాగైన అధికారంలోకి రావాలని అందరూ భార్గవిభేదాలు పక్కన పెట్టి పని చేయాలని అధిష్టానం ఆదేశిస్తుండగా కిందిస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ భువనగిరిలో జరుగుతున్న వర్గ రాజకీయాలు.

గ్రూపు పోరుతో ఎవరికి లాభం...

కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా గ్రూపు పోరుతో ఓడిపోతుందనేది కార్యకర్తలు గత దశాబ్ద కాలంగా చెబుతూ వస్తూనే ఉన్నారు. ప్రస్తుతం కూడా గ్రూపు విభేదాలు కుంభం వర్సెస్ కోమటిరెడ్డి అనే స్థాయిలో నడుస్తున్నాయి. కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం కోమటిరెడ్డికి ఇష్టం లేదని, ఆయన గ్రూపు మనిషి పంజాల రామాంజనేయులు గౌడ్ ప్రమోద్ కుమారులు కావాలని బీసీని నాదం తెరపైకి తీసుకొస్తున్నారని కుంభం వర్గీయులు నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ వర్గ పోరుతో అధికారపక్షం లాభపడే అవకాశం లేకపోలేదు.

ఢిల్లీకి భువనగిరి బీసీ పంచాయతీ....

భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను బీసీలకు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ , పి.ప్రమోద్‌కుమార్ నేడు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల చారిని , రాహుల్ గాంధీని కలవనున్నట్లు ,ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుకునున్నట్టు సమాచారం.

పారదర్శకంగా పథకాలు అమలు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేలు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం ఆయన లబ్దిదారులకు అందజేశారు. మరి కొంతమంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీచేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇండ్లు లేని నిరుపేదలకు సొంత ఇండ్లు అందజేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్,హరీష్ రావు, జగదీశ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం చేసిన రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా వల్ల మునుగోడు నియోజకవర్గంకు పట్టిన శని వదిలిందన్నారు. ఉప ఎన్నికల్లో తనను గెలిపించడం మూలంగా రూ.571 కోట్లు మంజూరు చేయించానన్నారు.ఈ నిధులతో చౌటుప్పల్-నల్లగొండ, మునుగోడు-ఇడికుడ,చండూరు-కనగల్లు,మర్రిగూడెం- కొత్తాలు డబల్ రోడ్లతో పాటు నారాయణపురంలో గిరిజన ఆశ్రమ పాఠశాల,సంతు సేవాలాల్ భవనం ఏర్పాటు,చౌటుప్పల్ లో 100పడకల ఆసుపత్రి,చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామాల్లో రూ.2 కోట్ల నుంచి50 లక్షలు తగ్గకుండా సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. కెసిఆర్ మరోసారి తనకు అవకాశం ఇచ్చిండన్నారు.ఆశీర్వదించి గెలిపిస్తే మునుగోడును అభివృద్ధి పథంలో తీసుకుపోతానన్నారు. శివన్నగూడెం,లక్ష్మణాపురం ప్రాజెక్టులను పూర్తిచేసి ఆ నీళ్లతో ఈ ప్రాంత ప్రజల కాళ్లు కడికి రుణం తీర్చుకుంటానన్నారు.వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కేసిఆరే మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు..తస్మా జాగ్రత్త:సంక్రాంతి ముందు గంగిరెద్దుల వాడు వచ్చినట్టు ఎన్నికల ముందు రాజగోపాల్ రెడ్డి వస్తారు.ప్రజలారా తస్మా జాగ్రత్త అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశం,సర్పంచ్ కట్టెల బిక్షపతి,ఎంపీటీసీ సభ్యులు ఈసం యాదయ్య,నర్రి పావని,పిఎసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు సుర్వి యాదయ్య,మైల యాదవ రెడ్డి,పాండురంగానాయక్,ఒగ్గు గణేష్,చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాథ రావు,డిపిఓ సునంద,డిఎల్పిఓ సాధన,తాసిల్దార్ ఎం.కృష్ణ,ఎంపీడీవో ఆవుల రాములు,ఉప సర్పంచ్ బాలగోని భిక్కులు తదితరులు పాల్గొన్నారు.



ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయనిశాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతె మండలం నామవరం, మామిళ్లగూడెం, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన ఓపిడిఆర్ ,కాంగ్రెస్ పార్టీలకు 200మంది ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...... అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు , మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల నగేష్, కొత్తపల్లి శ్రీనివాస్, చింతలపాటి రవి, నాయకులు యాతాకులు ఎంకన్న,దామల చిన్న వెంకన్న, యువత ప్రధాన కార్యదర్శి చంటి, నాయకులు పుల్లయ్య, మట్టిపెళ్లి ఎంకన్న, రమేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలి

- ఎలక్ట్రోలర్ అబ్జర్వర్ నిర్మల



నవతెలంగాణ- భువనగిరిరూరల్

తుది ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్ కె.నిర్మల సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏఆర్ఓ. ఏఇఆర్ఓలతో ఆమె సమావేశమై ఓటర్ నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పుల దరఖాస్తులను మండలాల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని, ఓటర్ జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, చనిపోయిన వారి దరఖాస్తులకు సంబంధించి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫామ్ 6,7,8 దరఖాస్తులకు సంబంధించి మిగిలిన దరఖాస్తులను వంద శాతం ఈరోజు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి ప్రతి దరఖాస్తుకు ఒక ఫోల్డర్ ఫైల్ ఏర్పాటు చేశామని, దరఖాస్తుల విచారణ కూడా డిటైల్డ్ గా చేయడం జరుగుతున్నదని, ఓటు నమోదు, మార్పులు, చేర్పులపై బూత్ లెవల్ అధికారులు ఏ రోజు ఏ ఇంటికి వెళ్లారు అనేది కూడా పరిశీలించుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో దరఖాస్తులపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సులభంగా పరిష్కరించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహశీలుదార్లు (ఏఈఆర్ఓ), ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- కేతెపల్లి



గ్రామాల అభివృద్ధికి సీఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు నకిరేకల్ మండలం నోముల టూ కేతపల్లి మండలం గుడివాడ వరకు రూ.64 లక్షలతో బీటీ రోడ్డు మరమ్మతు పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ... గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు.అనంతరం నకిరేకల్ మండలం చందుపట్ల టూ కేతపల్లి మండలం బండపాలెం వరకు రూ. 1.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన నక్క విజయ్ కుమార్ కు సి.ఎం సహాయనిధి ద్వారా 60 వేల రూపాయలు మంజూరు అవ్వగా అట్టి చెక్కును బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు లబ్దిదారునికి అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణు బాబు, జానపాటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సుధాకర్ రెడ్డి, మొదాల వెంకన్న, భిక్షం, సైదులు, సతీష్ పాల్గొన్నారు..

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

ఆపదలో ఉన్న వారిని ఎల్లప్పుడూ అండగా ఉంటామని యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో ఇటీవల మరణించిన బూడిద సత్తమ్మ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 5000 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులు బూడిద రామచంద్రయ్య, కుమారుడు యాదగిరి లకు పాపట్ల నరహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద నరసింహ, వెంకటేష్, ప్రశాంత్, పరమేష్ కుమార్, వంశీ, మధు, సింహాద్రి, వగ్గు శివకుమార్, శశి, ఆకాష్, పాపట్ల మధు, పులిగిల్ల శివరాం, ఇటుకల గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

దళితబంధు అందరికీ ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని కోరుతూ స్వరూపంగా ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపంగా ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద దళితులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఏలంల శాలిని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సెక్షన్ 6 (8) (జె) ప్రకారం వివిధ పథకాల అర్హులైన వారి జాబితా తుది నివేదికను తయారు చేసిన గ్రామసభ పరిశీలించాల్సి ఉంటుందన్నారు. అధికార పార్టీ అవేమీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అర్హులైన వారిని మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామంలోని దళితులు పాల్గొన్నారు.



చైతన్యానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ బడుగు, బలహీనవర్గాల చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. చింతపల్లి మండలం మాల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం నాటి తరాన్ని ఎంతో ప్రభావితం చేసిందని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్,కొండూరు శ్రీనివాస్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్,అక్కుతోట నర్సింహా, మాల్లోజు జగన్,కాశమోని యాదయ్య బాచేపల్లి నిరంజన్ గౌడ్,, జిట్టా జగన్,గ్యారా పోషయ్య,పున్న సత్తయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో, స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చండూరు జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ బీసీ వెనుకబడిన వర్గాల కొరకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. గట్టుప్పలలో బాపూజీ ఎనిమిది అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం కొద్దీ రోజుల్లోనే ఆవిష్కరణ చేయబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ మనోహర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ : స్వతంత్ర సమరయోధుడు,తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత కొండా లక్ష్మణ్ బాపూజీ 96వ జయంతి వేడుకలు బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఘనంగా



నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహేందర్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు,డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నేటి తరానికి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడు. అనిఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.108వ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నార్కట్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాలు పూలమాలవేసి నివాళులర్పించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా నెమ్మని గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి, టౌన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు గంజి కేశవులు బడుగు రాములు చలమల దశరథ కర్ణాటక , నామని ప్రభాకర్, పున్న వెంకటేశం, కోట నరేష్, చిట్టిపోలు దామోదర్, వెంకటేశం, లింగయ్య శ్రీరంగం కోడి యాదగిరి, సంగిశెట్టి రవికుమార్, శ్రీహరి సుంకి, శ్రీను, రాపూలు రవి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ఆయన చిత్రపటానికి టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు కారంగి



ఆంజనేయులు, నూక సుధాకర్, మల్లయ్య రాజు, రాంబాబు, రాము, అంజయ్య, రాములు, వెంకన్న, లింగయ్య, రమేష్, గోపి, శ్రీను, రాజేష్, సైదులు, బాలకృష్ణ, కొండయ్య, జానీ, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మశాలి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైది రెడ్డి, సంఘం అధ్యక్షుడు దుస్స సత్యనారాయణ, పెండం సదానందం, గుర్రం గణేష్, సంఘ నాయకులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

హాలియా : హాలియా ప్రధాన కూడలి వద్ద పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు ఆధ్వర్యంలో తొలి మలి దశల తెలంగాణ పోరు కెరటం మూడు తరాల ఉద్యమ నాయకుడు అదిలాబాద్ ముద్దు బిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం, యువజన సంఘం పక్షాన ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుకుడల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, యువజన సంఘ నాయకులు కృష్ణ, గద్దె రాజు, సంఘ పెద్దలు, కొంగరి రవి, ఐటిపాముల శంకర్, రాపోలు వాసు, కకె 3000 శ్రీను,ముషిని యాదగిరి, లక్ష్మి నారాయణ, బోడ నారాయణ గంజి కృష్ణ ,బీజేపీ స్టేట్ లీడర్ కొంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

స్వాతంత్ర సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం కన్వీనర్ బావండ్ల పాండు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్టం కోసం తొలి, మలి దశ ఉద్యమానికి నాంది పలికి తన మంత్రి పదవిని, తన ఇల్లును కూడా ఉద్యమానికి అందించిన మహానుభావుడు చేనేత సంఘాలను ఏర్పాటు చేసి పద్మశాలీలా కుల వృత్తి ను కాపాడిన ఆదర్శ పురుషుడు అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ అంజయ్య పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షు కార్యదర్శి లు నామని సోమయ్య, జెల్లా బిక్షం, పోపా అధ్యక్షులు క్యేమా వెంకటేశం,మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, రాపోలు వెంకటేశ్వర్లు, రామాప్రసాద్,కోడి జనార్దన్, మసురం వెంకట్రాములు, రాజు పిల్లమర్రి రమేష్, ప్రభాకర్ కోడి లక్ష్మయ్య,నాగేందర్, ఈశ్వర్ జిల్లా శ్రీను,చిలుకూరి బాలు, శ్యామ్ లు పాల్గొన్నారు.



పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాలలో 46 లక్షల రూపాయల పనులు, కొండమల్లే పట్టణంలో రూ.31 లక్షల ఎమ్మార్సీ భవన నిర్మాణ పనులు, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలను రూపురేఖలను మార్చి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.దసురునాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, ఉపసర్పంచ్ ముక్కామల రాజలింగం, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, ఆదిరాల రాము పంగలాలయ్య, మేదరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో శ్రమదానం

నవతెలంగాణ-దామరచర్ల

స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా వాడపల్లి గ్రామంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని శివాలయం , కృష్ణనది పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రవంలో ఎంపిపి నందిని రవితేజ ,జెడ్పిటిసి లలిత హతిరం , సర్పంచు కొందుటి మాధవి సిద్దయ్య ,ఎంపిటిసి కే.అనంత లక్ష్మి శ్రీనివాస రెడ్డి , ఎంపిడిఓ జానయ్య , ఏ పి డి నాగయ్య , ఎస్ బి ఎం జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ శంకర్ బాబు ,ఎం పీవో మోహిన్ బిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నాసిక రకం ఇసుకతో సీసీ రోడ్లు వేయొద్దు

నవతెలంగాణ-చింతపల్లి

నాసిక రకం ఇసుకతో సీసీ రోడ్లు వేయొద్దని పీకమల్లేపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. చింతపల్లి మండలంలోని పీకే మల్లేపల్లి గ్రామంలో సీసీ రోడ్లు 20 లక్షలతో ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులతో వేస్తున్నప్పటికీ ఇసుక లేకుండా నాసికారకం ఇసుకతో సీసీ రోడ్లు వేస్తున్నారని ఎస్సీ కాలనీవాసులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ వార్డులలో సీసీ రోడ్లు వేయడం ఎంత అవమానకరంగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీకే మల్లేపల్లి గ్రామంలో ఎస్టిఎఫ్ నిధులతో 20 లక్షలు మంజూరు అయినప్పటికీ అధికారులు మాత్రం అంటి ముట్టినట్టుగా వివరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీ వాసులైన పోలే లాలయ్య మాట్లాడుతూ ఎస్సీలు అంటే అంత చులకన మాట్లాడుతున్నారని ఎస్సీల వార్డుల్లో అభివృద్ధి చేయడమే కష్టంగా ఉందని ఇంత భేదాభిప్రాయం ఎందుకని వాళ్ళు అభిప్రాయపడ్డారు. తక్షణమే పంచాయతీరాజ్ ఏఈ, డీఈలపై చర్య తీసుకొని ఎస్సీ కాలనీలో వేస్తున్న రోడ్లపై పర్యవేక్షణ చేసి తమ కాలనీవాసులకు న్యాయం చేయాలని అధికారులు కోరారు. పై అధికారులు చర్య తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలివ్వాలి

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం చండూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశానికి నెల్లికంటి సత్యం పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి పథకంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి కేటాయించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ వారికే చెందే విధంగా అమలు చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, ఆర్ అంజయ్య చారి, బొల్లూరి నరసింహ, గురిజా రామచంద్రం,గిరి రమ, నలపరాజు సతీష్ కుమార్ , ఈదుల బిక్షం రెడ్డి, చాపల శ్రీను, బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలని పీకే మల్లేపల్లి గ్రామ సర్పంచ్ కొప్పోలు పార్వతి అమర్నాథ్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీలో ఉన్న అభివృద్ధి పనుల్లో భాగంగా అన్ని వార్డులలో పర్యవేక్షించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా ఎలాంటి సమస్య ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు యాదవ్, అనంతల పెద్ద జంగయ్యగౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

నవతెలంగాణ-పెద్దవూర



బంగారం, నగదును అపహరించిన బిహారి దొంగను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. సాగర్ సీఐ భీసన్న తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రం సివాజ్ జిల్లా భగవాన్ పూర్ మండలం మొరకాస్ గ్రామానికి చెందిన నీరజ్ కుమార్ సింగ్ (25)గత కొద్దినెలలుగా సంగారం గ్రామంలో ఊరి చివర ఒక షెడ్‌లో ఉంటూ మండలం లోని సుంకిశాల వాటర్ ప్రాజెక్టులో నెలకు 8000 ల వేతనం తో జేసిబి నడుపుతూ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 24 వ తేదీ అర్ధరాత్రి సమయంలో సంగారం గ్రామానికి చెందిన బైరోజు భారతమ్మ ఇంటి వెనుక ఉన్న తలుపు బేడేం తీసి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న తులం పావు బంగారం మూడు ఉంగరాలు, 10 వేలు నగదును అపహరించాడు. ఈ విషయం పై బాధితురాలు ఈ నెల 25వ తేదీన పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ విషయం పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో దొంగిలించిన బంగారాన్ని హైదరాబాద్‌లో అమ్ముకుందామని నిందితుడు నీరజ్ కుమార్ సింగ్ సంగార స్టేజీ వద్ద బస్ కోసం ఎదురు సూస్తుండగా ఆదేసమయంలో పోలీస్ వాహనం వస్తుండడం గమనించి నిందితుడు పారిపోవడానికి ప్రయత్నం చేశాడు. పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఈకేసు 24 గంటల్లో ఎస్ఐ అజ్మీర రమేష్ చేదించి నిందుతుణ్ణి పట్టుకొని సిఐ భీసన్న ముందు హాజరు పర్చగా సిఐ విచారణ చేపట్టారు. 8000 రూపాయలు సరిపోక పోవడంతో దొంగతనం చేయవలసి వచ్చిందని నిందితుడు తెలిపినట్లు చెప్పారు. దొంగతనం చేసిన తులంపావు బంగారం ఆభరణాలు, 4,500 డబ్బులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామని తెలిపారు. 24 గంటల్లోనే కేసుని చేదించిన ఎస్ఐ అజ్మీర రమేష్‌ను సిఐ అభినధించారు.

రెవెన్యూ డివిజన్ కోసం దీక్ష

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల డివిజన్ చేయాలని రిలే నిరాహార దీక్ష బుధవారం 14వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేసేంతవరకు ఉద్యమ ఆపేది లేదని, చండూరు రెవిన్యూ డివిజన్లో నాంపల్లి మండలాన్ని కలపద్దని అఖిలపక్ష నాయకులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, జర్నలిస్టు రాజు, భాస్కర్, యాదగిరి, పురుషోత్తం, వెంకటేష్, మునగల రవీందర్ రెడ్డి, వటికోటి జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పెద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బండ్లగూడలో పెద్దాపురం గ్రామ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు ఇందిర ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కీళ్ల నొప్పులు, వాత రోగములు, అజీర్తి, మలబద్ధకం, శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా కళ్ళ కలకలు రాకుండా ఉచితంగా హోమియోపతి మందులు అందజేసి ఆయుర్వేద కరదీపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, ఇందిరా, రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ మళ్ళీ నిర్వహించవలసిందే

ప్రభుత్వానికి హై కోర్ట్ ఆదేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టులో షాక్ తగిలింది. టీఎస్‌పీఎస్సీ అప్పీల్‌ను హైకోర్టు ధర్మాసనం బుధవారం కొట్టివేసింది. బయోమెట్రిక్ అమలు చేయకుండా టీఎస్ పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో సింగల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీఎస్పీఎస్సీ డివిజన్ బెంచ్ అప్పీల్‌కు వెళ్లింది. ఈ నేపథ్యంలో బుధవారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దుపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి తీర్పును సమర్థించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు నిర్ణయం సరైనదేనని, ప్రిలిమ్స్ మళ్లీ నిర్వహించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. పరీక్షలో అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ అమలు చేయాలని కోర్టు ఆదేశించింది.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులు నిమిత్తం రూ.16 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, రాసమల్ల శ్రీనివాస్ , సంకోజు సతీష్, శ్రీకాంత్, కౌన్సిలర్ శ్రీను, కిరణ్, నర్సింహ, వంశీ పాల్గొన్నారు.

ఆర్థిక సహకారం అందించాలని ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

పొదుపు మహిళా సంఘాల అప్పులను రద్దు చేయాలని, ప్రతి గ్రూపుకు రూ. 20 లక్షలు ఆర్థిక సహకారం అందజేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి గ్రూపుకు విధిగా ఇన్సూరెన్స్ చేయాలనీ, ప్రమాద, సహజ మరణాల్లో మరణిస్తున్న మహిళలకు వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలనీ, దసరాకు స్త్రీనిధి నుండి ప్రతి గ్రూపు మహిళకు రూ. 2 వేల చొప్పున బోనస్ అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గం జలంధర్, చిట్టిమల్ల శ్రవణ్ కుమార్ యోధ, ఎన్నమల్ల ప్రదీప్, జిల్లా శేఖర్, ఎలిజాల నాగరాజు, యారా వెంకన్న, చింతమల్ల విజయ, సూరారపు ఇందిరమ్మ బుచ్చాల జగదాంబ, పున్నంరాజు అండాలు, జిల్లా సునీత పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన వేముల ప్రవీణ్‌కు మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల శ్రీలత విక్టర్, వార్డు మెంబర్లు రాములు, వెంకన్న పాల్గొన్నారు.

ఆటంకం లేకుండా నిమజ్జనం చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి



ఎలాంటి ఆటంకం లేకుండా వినాయకుడి నిమర్జనం చేసుకోవాలని ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నప్పుడే మానసికంగా అభివృద్ధి చెందుతారని వారన్నారు. వినాయకుడి నిమజ్జనం సందర్భంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందికరంగా ఉండొద్దని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వెళ్లాలని వారన్నారు. గత వారం రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడికి లడ్డు వేలంపాటలో 1,21,000 కు చిక్కండ రాజ్యలక్ష్మి కైవసం చేసుకున్నారు. చిన్న లడ్డును రాందేవ్ బాబా నర్పర్ సింగ్ 61 వేలకు చిన్న లడ్డును చేసుకోగా,, కలశంను సురేష్ కుమార్ స్వీట్ హౌస్ ప్రోప్రేటర్ 35వేల రూపాయలకు కైవసం చేసుకుని శాలువాతో సన్మానించారు. గణేష్ కమిటీ కమిటీ సభ్యులు దండేడ్కర్ నరేష్, చిక్కొండ సాయిరాం, చిక్ కొండ భాస్కర్, అనంతుల నాగరాజు, సుదర్శన్, అనంతుల పవన్ కుమార్ గౌడ్, తదితరులున్నారు.

శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గణేష్ నిమజ్జన శోభాయాత్రను జిల్లా కలెక్టర్ ఆర్వీ. కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం పాతబస్తీ హనుమాన్ నగర్ మొదటి గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ మధ్యనే మహిళా రిజర్వేషన్ ఆమోదం పొందినందున మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. పాతబస్తీలోని అన్ని వార్డులలోనీ గల్లీలలో సిసి రోడ్లు పునరుద్ధరించి, డ్రైనేజీ పనులు మొదలగున వాటికి 7 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఆర్వీ. కర్ణన్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా వివిధ జిల్లాలలో పనిచేశాను. కాని నల్లగొండలో మతసామరస్యం పాటిస్తూ ముస్లిం సోదరులు కూడా గణేష్ నిమజ్జనం శోభా యాత్రలో పాల్గొనడం చాలా సంతోషకరం అన్నారు. ఇదే తెలంగాణ యొక్క ప్రత్యేకత అయిన గంగా, యమునా, తెహజీబ్ గా పేర్కొన్నారు. ఈ శోభాయాత్రలో పాల్గొని అన్ని వర్గాల ప్రజలు పోలీసుల సహకారంతో ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ఎస్.పి అపూర్వరావు .మాట్లాడుతూ, గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా చూడాలని ఉత్సవ సమితి సభ్యులను కోరారు.ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవర్గ సభ్యులు అన్నదానం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. మన దేశం భారతదేశం స్వభావం, లక్ష్యము, ఆరాధన పద్ధతులతో మన సంస్కృతిని కాపాడుకుంటూ ధర్మాన్ని ఆచరిస్తున్నాం. అందులో భాగంగానే గణపతి ఆరాధన అన్నారు.

రాజకీయ వేలం..

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసినా గణేష్ విగ్రహం వద్ద పూజలు అందుకున్న లడ్డు ప్రసాదమును వేలం వేయగా 36 లక్షలకు పట్టణానికి చెందిన పెరిక కరణ్ జయరాజ్ వేలంపాటలో పాల్గొని సొంతం చేసుకోగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పేరిక కరణ్ జయ రాజ్ కు అందజేశారు. అయితే వేలాన్ని ముందుగా ఆర్కే ఫౌండేషన్ చైర్మన్, ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ వేలంపాటను ప్రారంభించారు. పది లక్షలతో వేలం పాటను ప్రారంభించగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వర్గానికి చెందిన పెరిక కరణ్ జయరాజు కూడా వేలంలో పాల్గొన్నారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన బిజెపి నాయకులు నాగం వర్షిత్ రెడ్డి కూడా వేలంలో పాల్గొనగా, ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా వేలంలో పాల్గొన్నారు. చివరగా పిల్లి రామరాజు యాదవ్ 22 లక్షల వరకు వేలంపాడగా, బిజెపి నాయకులు నాగం వర్షిత్ రెడ్డి 35 లక్షల వరకు వేలం పాడారు. అయితే ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వర్గీయులు పెరిక కరణ్ జయరాజ్ అత్యధికంగా 36 లక్షల వేలంపాడి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్,మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటయ్య, కర్నాటి విజయకుమార్, నేతి రఘుపతి, మామిడి శ్రావణ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పల్లెబోయిన శ్యాంసుందర్, నూకల నరసింహారెడ్డి, మాధగోని శ్రీనివాస్ గౌడ్, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి, బొర్రా సుధాకర్, మాలే శరణ్య రెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, కంకణాల శ్రీధర్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, పెరిక కరణ్ జయరాజ్, మైనార్టీ నాయకులు,శాంతి కమిటీ సెక్రెటరీ హఫీజ్ ఖాన్, కలీం భాయ్, పాషా, స్థానిక వార్డ్ కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని ఆగమోత్కూర్ గ్రామంలోని గ్రామ సర్పంచ్ ఆగా అఫ్జల్ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నుండి ఉప సర్పంచ్ బంటు వెంకన్న, నాలుగో వార్డు సభ్యులు నకరికంటి రాములు ఐదవ వార్డు సభ్యుడు బంటు నాగరాజు, అవిరెండ్ల సుధాకర్, అవిరేండ్ల నాగేష్, బొల్లికొండ సైదులు బొల్లికొండ సతీష్, బొల్లికొండ రమేష్, కృష్ణతో పాటు దాదాపుగా 200 మంది కార్యకర్తలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అనేక రకాల సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు అధికార పార్టీలోకి చేరడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మోషన్ అలీ, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు చొక్కా రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్రను ప్రారంభం

నవ తెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలోని పలు వినాయక విగ్రహల వద్ద బుధవారం దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్రను ప్రారంభించారు. నవ రాత్రులు పూజలు నిర్వహించిన భక్తులు బుధవారం నియోజకవర్గంలోని గ్రామాలలో పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు .విగ్రహాలను నాగార్జున సాగర్ ,అక్కంపల్లి, డిం డి ప్రాజెక్టుల్లో నిమజ్జనం చేయగా, పట్టణంలోని విగ్రహాలను భీమనపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. మున్సిపాలిటీ సిబ్బంది తాగునీటి ,లైట్లు, క్రేన్ సౌకర్యం కల్పించారు. విగ్రహాలని ఊరేగింపుగా వెళ్లి గాంధీ విగ్రహం వద్ద నుండి నిమజ్జనానికి బయలుదేరాయి .ఎలాంటి సంఘటన జరగకుండా డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో డివిజన్లోని సి ఐ, ఎస్ఐ ల తో బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పెద్ద రామాలయం గణపతి లడ్డు రూ.77,777 లకు కాంగ్రెస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ వేలం పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఒడిత్య దేవేందర్ నాయక్, టీవీ యాన్ రెడ్డి, పొన్నబోయిన సైదులు,జింకల లింగయ్య, నక్క వెంకటేష్ యాదవ్, పగిడి మర్రి రఘురాములు, బొడ్డుపల్లి కృష్ణ,గుర్రం నిరంజన్,,నేతల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

యుక్త వయసులో ఒత్తిడికి గురికావద్దు

నవతెలంగాణ-దేవరకొండ

యుక్త వయసులో ఆడపిల్లలు ఎలాంటి ఒత్తిడిలకు గురికా వద్దని డాక్టర్ ఇందిరా రాణి అన్నారు. సెంటర్ ఫర్ వరల్డ్ సాలి డారిటి వారు గ్రామ్య సంస్థ సహకారంతో బుధవారం కిశోర బాలికల యువతి సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడారు. ఒత్తిడిలను ఎలా అధిగమించాలి, పౌష్టికాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. కిషోర్ బాలికల హక్కులు, మహిళల చట్టాల, గురించి అవగాహన కల్పించారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూఎస్, గ్రామ్య ప్రతినిధులు, టీచర్లు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గణేష్ నిమజ్జనం కు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ అర్.వి..కర్ణన్ ఎస్.పి.అపూర్వ రావు తో కలిసి వల్లభ రావు చెరువు, పిట్టంపల్లి గ్రామ పరిధిలోని బీమా చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ శాఖ తరపున రెండు చెరువుల వద్ద,పట్టణం లో విగ్రహాలు వాహనం పైకి ఎక్కించుటకు ఆరు భారీ క్రేన్లు, త్రాగు నీరు,మత్స్య శాఖ తరపున చెరువుల వద్ద బోట్లు, గజ ఈతగాళ్ళు,, పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అవసరం ఉంటే స్థానిక రెవెన్యూ, పోలీసులు వెంటనే అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, గణేష్ విగ్రహాల తరలింపులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, వరుస క్రమంలో విగ్రహాల నిమజ్జనానికి అనుమతించాలని పోలీసుల అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం రాష్ట్ర పురపాలక,పట్టణ శాఖ మంత్రి కె . టి.రామారావు పర్యటన. సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభ పనులు ఎస్.పి. తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఐటి హబ్ ప్రారంభం, విద్యార్థులతో ఇంటరాక్షన్, కెనాల్ పక్కన ఏర్పాటు చేసిన బండ్ ప్రారంభము తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-దామరచర్ల

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలు బుధవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకొండ : వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు మూడవరోజు బుధవారం సమ్మెలో భాగంగా స్థానిక పి హెచ్ సి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు నాగటి నాగరాజు, బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి ,విమల, విజయ, లలిత, అంజమ్మ, మంజుల, వెంకటమ్మ , కళావతి, తదితరులు పాల్గొన్నారు.

సాయిరాం దంపతులనును సన్మానించిన కమిటీ సభ్యులు

నవతెలంగాణ -చింతపల్లి



చింతపల్లి మండలంలోని కురుమేట్ ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద నిత్య అన్నదాత చిక్కొండ సాయిరాం దంపతులు బుధవారం జరిగిన వేలంపాటలో 1,21,000.లకు లడ్డులు కైవసం చేసుకున్నాడు.చిన్నలడ్డు 61,000లకు నర్పత్ సింగ్ కలశం 35,000 లకు సురేష్ కవచనం చేసుకొని చుట్టుపక్కల గ్రామాల్లోనే అత్యధికంగా వేలంపాట్లో ఉందని పలువురు పేర్కొని వారిని సన్మానించారు.